


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 6 జూలై 2025 13 పేజీలు


### ఆధునిక సాంకేతికతత పట్ల
## విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి

- ఐ.టి,పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్‌ను తీర్చిదిద్దాలి
- ఏఐ టూల్స్, స్పోకన్ ఇంగ్లీష్‌పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలి
- మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

**సూర్య మంథని**



ఆధునిక సాంకేతికతత పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఐ.టి,పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మంథని జూనియర్ కళాశాలమైదానంలో 35 లక్షల నిధులతో చేపట్టిన సింథటిక్ టెన్నిస్ కోర్టు, 10 లక్షలతో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులకు, 4 కోట్ల 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన రావుల చెరువు బ్యూటిఫికేషన్ పనులకు ,2కోట్ల 99 లక్షల రూపాయలతో చేపట్టిన అయ్యగారి చెరువు బ్యూటిఫికేషన్ పనులకు,గంగపురి వద్ద 2కోట్ల55లక్షల రూపాయలతో చేపట్టిన 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. మంథని పట్టణంలోని బోయిన్ పేట వద్ద 12 లక్షల రూపాయలతో (మిగతా 2లో)

### అభివృద్ధిలో కరీంనగర్ పార్లమెంట్‌ను
## నెంబర్-1గా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ప్రజల అభ్యున్నతి కోసం స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పని చేస్తున్నా
- కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి

**సూర్య వీణవంక**

గడిచిన 6ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 20 వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసినట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు, ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పని చేస్తున్నట్లు తెలిపారు. (మిగతా 2లో)




## పల్లెదవఖానతో ప్రజలకు మరిన్ని వైద్య సేవలు

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య పెగడపల్లి**



గ్రామాల్లోని పేద ప్రజల కోసం పల్లె దావఖానతో మరిన్ని వైద్య సేవలు అందించవచ్చు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆరవెల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య ఉప కేంద్రం, పల్లె దవాఖాన మంత్రి ప్రారంభించారు. మద్దులపల్లి గ్రామానికి చెందిన మనోజ్ కు వికలాంగుల కోటాలో త్రీ వీలర్ స్కూటీని మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవడానికి, సీజన్ సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఆరోగ్య కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై ఉన్న అపోహను తొలగించేలా ప్రభుత్వ దవాఖానాలు సేవలందిస్తున్నాయని అన్నారు . పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం



ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా లాంటి పలు సంక్షేమ పథకాలు ప్రవే శపెట్టి అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజల కు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దవాఖానాకు నిర్మాణానికి భూమి విరాళంగా ఇచ్చిన కస్తూరి సత్య భాయి కుమారులను మంత్రి సన్మానించారు. (మిగతా 2లో)

## కోరుట్ల పట్టణంలో బాలిక దారుణ హత్య

**సూర్య కోరుట్ల టౌన్**





కోరుట్ల పట్టణంలో బాలిక దారుణ హత్యకు గురైంది. కోరుట్ల పట్టణానికి చెందిన ఆకుల రాము ఆదర్శ నగర్ లో నివాసముంటున్నారు.వారి కూతురు ఆకుల హితిక్ష (5)హత్యకు గురైంది.శనివారం రాత్రి సమయంలో పాప కనబడటంలేదు అని తలి దండ్రులు వెతకగా పాప శవమై కనిపించింది. పాప మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు .సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న కలెక్టర్

**సూర్య కరీంనగర్**



జగన్నాథ రథయాత్ర కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ లో నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. జగన్నాథ స్వామి దర్శనం చేసుకుని, స్వామి వారి రథం వెళ్లే దారిని బంగారు చీపురుతో శుభ్రం చేసిన కలెక్టర్ భక్తులతో కలిసి రథం లాగారు. రాంనగర్ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయం నుండి ప్రారంభమైన ఈ రథయాత్ర మంకమ్మ తోట,గీతా భవన్ బస్టాండ, కమాన్, శాస్త్రి రోడ్, టవర్ సర్కిల్ మీదుగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు.

# ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి)**

నిర్మించిన చిల్డ్రన్ పార్క్, పోచమ్మ వాడ పాల కేంద్రం వద్ద ఉష ఇంటర్నేషనల్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని , సీతారామ సేవా సదన్ సౌజన్యంతో మంత్ర పురి పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థం ముక్తి దామం (గ్యాస్ ఆధారిత జ్వ లన యంత్రం) , జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో సీడ్స్ ఎన్.జి.ఓ ద్వారా 58 లక్షలతో నిర్మించిన అధునాతన డిజిటల్ క్లాస్ లు, లైబ్రరీని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,విద్యా, వైద్యం రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్నారు. పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని నమ్మకం కలిగిస్తూ బడి బాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నా మని అన్నారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 25 మంది కొత్త విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి వచ్చి చేరడం చాలా సంతోషకరం అని అన్నారు.గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులకు తన వంతు ప్రయత్నం చేస్తానని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నూతనంగా 10 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులను మనం భర్తి చేశామని అన్నారు. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎక్కడ ఎటువంటి ఆరోపణలు రాకుండా పారదర్శకంగా పూర్తి చేసామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నూతన సాంకేతికతను నెర్పించాలనే లక్ష్యంతో మంథని బాలికల పాఠశాలలో 58 లక్షలతో డిజిటల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా కంప్యూటర్ ల్యాబ్ , లైబ్రరీ మన విద్యార్థులకు అందుబాటులో ఉందని అన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతికతను అలవాటు చేసుకుంటూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు.మంథని నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాస్ లను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని అన్నారు. రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలని అన్నారు. మంథని లో ఉన్న ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని మంత్రి సూచించారు. ఏఐ టూల్స్ (కృత్రిమ మేధస్సు) పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుం దని అన్నారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.మంథని పాఠశాలలో టీచర్లకు డిజిటల్ స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మంథని పట్టణంలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేశామని, 30 మంది యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. స్థానిక యువతకు , విద్యార్థులకు నైపుణ్యాలు పెంచితే పరిశ్రమలు కూడా ఇక్కడ అధికంగా వస్తాయని అన్నారు. పాఠశాలలో ఉన్న మిగిలిన క్లాస్ రూమ్ లను కూడా డిజిటల్ చేయాలని, డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలని మంత్రి ఆదేశించారు. పిల్లలు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలని, పెరుగుతున్న సాంకేతికతను ఉపయోగించాలని, దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో కరీంనగర్ పార్లమెంట్‌ను నెంబర్-1గా తీర్చిదిద్దడమే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**

శనివారం ఉదయం హుజురాబాద్ నియోజక వర్గంలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వాగతం పలికారు. ఆయనతో కలిసి జాతీయ ఉపాధి పథకం కింద వీణవంకలో రూ. 78 లక్షల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సిసి రోడ్లను, అలాగే జమ్మికుంట మండంలోని గంగ్రపల్లి, ఇతర గ్రామాల్లో 78 లక్షల వ్యయంతో నిర్మించిన 13 అంతర్గత రోడ్లను ప్రారంభించారు. స్థానిక బిజెపి నాయకు ల నివాసాలకు వెళ్లి ముచ్చటించారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండలంలో జాతీయ ఉపాధి హామీ నిధుల కింద 78 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సిసి రోడ్లను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, మీకు తెలుసు మోది ప్రభుత్వం రోడ్లకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, నేను ఎంపిగా, కేంద్ర మంత్రిగా ఉంటూ ఎక్కువ నిధులు కరీంనగర్ పార్లమెంట్ కు తీసుకొచ్చానంటే అవి రోడ్ల కోసమే అని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఆరేళ్లలో మొత్తంగా 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకు వచ్చానని, అందులో సింహభాగం గ్రామీణ ఉపాధి హామీ, ప్రధానమంత్రి సడక్ యోజన, సిఆర్ఐఎఫ్ కార్యక్రమాల నిధులతో పాటు జాతీయ రహదారుల విస్తరణ కోసమే ఎక్కువ నిధులు అని, ఎందుకంటే ఏ దేశమైనా,



రాష్ట్రమైనా, జిల్లా, గ్రామమైనా రవాణా సౌకర్యాలు బాగుంటేనే అవి బాగుపడతాయని, నేను 5 ఏళ్లు ఎంపిగా ఉన్నప్పుడు రెండేళ్ల కాలాన్ని కరోనా మింగేసిందని, అయినా ప్రజల కోసం మోది ని ఒప్పించి భారీ నిధులు తీసుకొచ్చా అని అన్నారు. ఇప్పుడు కేంద్ర మంత్రిగా ఇంకా నిధులు తీసుకొచ్చే అవకాశం వచ్చిందని, మొదటిసారి ఎంపి అయినప్పుడు బిజెపి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో రాష్ట్రమంతా తిరిగాల్సి వచ్చిందని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధిలో నెంబర్ – 1 గా తీర్చిదిద్దడమే లక్ష్యంతో పనిచేస్తున్నానని అన్నారు. అందులో భాగంగా సిఆర్ఐఎఫ్ నిధుల కింద 291 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించామని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో పార్లమెంట్ నియోజకవర్గంలో 31 కోట్ల 13 లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్లను, మొత్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు దాదాపు 650 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేశామని, ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆశీర్వాదంతో ఎంపిగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లకు పైగా ఖర్చు కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేలను ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నామో మీ అందరికి తెలిసిందేనని, మరికొద్ది రోజుల్లోనే కరీంనగర్ – జగిత్యాల రోడ్ల నిర్మాణ పనులను చేపట్టబోతున్నామని, టెండర్ల ప్రక్రియ కూడా త్వరలోనే మొదలు కాబోతోందని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని, ఎన్నికల తరువాత అభివృద్ధే మా ధ్యేయం అని, అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించేందుకు సిద్దంగా ఉన్నామని, ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులతో కలిసి పనిచేస్తున్నామని, ఎందుకంటే అందరం కలిసి సమిష్టిగా పనిచేస్తే ప్రజలకు మరింత మేలు చేయొచ్చనే ఉద్దేశంతోనే పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, సమ్మి రెడ్డి, ఆదిరెడ్డి, భాస్కర్, వినోద్, రవీందర్, మల్లారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కొమురయ్య, వెంకటేష్, సంపత్ రావు పాల్గొన్నారు.

# పల్లెదవఖానతో ప్రజలకు మరిన్ని వైద్య సేవలు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు.పల్లె దవఖాన ప్రారంభోత్సవం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ దావఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పులి మధుసూదన్, జిల్లా వైద్యాధికారి



ప్రమోద్ కుమార్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేష్, పి ఆర్ డిఈ అశ్విన్ కుమార్, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,వైస్ చైర్మన్ సత్తి రెడ్డి,నాయకులు కడారి తిరుపతి, ఒరుగలి శ్రీనివాస్, పురుషోత్తమ అనిల్ గౌడ్ ,కుంచె రాజేందర్, పన్నాటి నవీన్,మామిడాల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే..

**- పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వయో వృద్ధుల సంరక్షణ చట్టం పరిధిలోని ఒక కేసు విచారించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 30 రోజులలో కొడుకు ఇళ్ళు ఖాళీ చేయాలని తీర్పును వెల్లడించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వయో వృద్ధులు సంరక్షణ చట్టం పరిధిలోని కేసు విచారించారు.రామగుండం మండల ములోని ఎఫ్.సి.ఐ ప్రాంతానికి చెందిన ఒక వృద్ధురాలు తన కుమారుడు తన సంక్షేమం, పోషణ చూసుకోవడం లేదని తనని మానసికంగా వేదిస్తూ భయ బ్రాంతులకు గురిచే స్తున్నాడని పెద్దపల్లి రెవెన్యూ డివిజినల్ అధికారి తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేయుటకు ఇచ్చినటువంటి ఉత్తర్వులు అమలు జరుగలేదని తెలుపుతూ తన భర్త నిర్మించిన ఇంటి నందు తన మిగిలిన శేష జీవితాన్ని అందులో ప్రశాంతంగా గడపాలని తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేపించి తనకు న్యాయం చేయమని కోరుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు తల్లిదండ్రులు,వయోవృద్దుల పోషణ మరియు సంరక్షణ చట్టం, 2007 క్రింద దరఖాస్తు చేసుకోవడం జరిగింది. దరఖాస్తును పరిశీలించి తల్లిదండ్రులు,వయో వృద్దుల పోషణ , సంరక్షణ చట్టం, 2007 క్రింద అప్పీలు గా నమోదు చేసి ఇరు వర్గాలకు నోటీసులు జారీ చేసి విచారణ జరుపగా అర్జీదారు కుమారుడు అర్జీదారు యొక్క పోషణ, సంక్షేమం సరిగా చూసుకోవడం లేదని అందువల్ల అర్జీదారు మానసికంగా వేదనకు గురిఅవుతున్నాడని తెలిసింది. అర్జీదారు యొక్క కుమారుడికి ఇంటి నుండి ఎందుకు ఖాళీ చేయకూడదో తెలుపుటకు నోటీసులు జారీ చేయగా అర్జీదారు కుమారుడు అట్టి ఇల్లు వారసత్వ సంపద అని అందులో తనకు వాటా కలదని తెలుపగా ఈ అంశంలో పూర్తి విచారణ జరిపి తల్లిదండ్రులు, వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2007 లోని సెక్షన్ (23) , 21(3)(b) నియమం క్రమం అర్జీదారు యొక్క భద్రత, శ్రేయస్సు గౌరవాన్ని పరిగణనలోకి తీసుకొని అర్జీదారు యొక్క కుమారుడిని (30) రోజులలో ఇంటిని ఖాళీ చేస్తూ ఇకపై అర్జీదారునకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించినచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఆదేశాల అమలు జరిగేలా చూడాలని జిల్లా సంక్షేమ అధికారి,పెద్దపల్లి , సంబందిత పోలీసు అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.జన్మనిచ్చిన తల్లితండ్రుల బాగోగులను చూసుకో వాల్సిన భాద్యత వారి సంతానం పై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.

# సమాజాన్ని చదివిన గొప్ప కవి రావూరి భరద్వాజ

**కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షులు డా. పొన్నం రవిచంద్ర**

**సూర్య కరీంనగర్**



సమాజాన్ని చదివిన గొప్ప కవి రావూరి భరద్వాజ అని కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షులు డా. పొన్నం రవిచంద్ర అన్నారు.ఎనిమిదవ తరగతి చదువు మధ్యలో ఆపేసిన భరద్వాజ, గ్రంథాలయంలో పుస్తకాలు చదివి జ్ఞానాన్ని సంపాదించి గొప్ప రచయితగా ఎదగడం అసాధారణ విషయమని రవిచంద్ర పేర్కొన్నారు. డాక్టర్ రావూరి భరద్వాజ జయంతి సందర్భంగా ఈ రోజు ఫిలిం భవన్ లో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ, కరీంనగర్ ఫిలిం సొసైటీ, తెలంగాణ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రముఖ కవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎర్రోజు వెంకటేశ్వర్లు ప్రధాన ప్రసంగం చేస్తూతెలుగు రచనా ప్రపంచంలో వినూత్న సాహితీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనుడు రావూరి భరద్వాజ కేవలం 8వ తరగతి వరకే చదువుకున్న రావూరి పై చలం ప్రభావం ఎక్కువగా ఉండేదని అన్నారు. రావూరి భరద్వాజ భారత దేశపు అత్యున్నత సాహితీ పురస్కారం “జ్ఞానపీఠ అవార్డు” అందుకున్న మూడవ తెలుగు సాహిత్య దిగ్గజమని పేర్కొన్నారు. ఆయన తన జీవన గమనంలో సుమారు 187 పైగా పుస్తకాలను, 500 పైగా కథలను 37 కథా సంపుటాలుగా, 17 నవలలు, 6 బాలల మినీ నవలలు, 5 బాలల కథా సంపుటాలు, 3 వ్యాస, ఆత్మకథా సంపుటాలు, 8 నాటికలు, ఐదు రేడియో కథానికలు రచించారని చెప్పారు.ఈ సందర్భంగా మామిడి హరికృష్ణ దర్శకత్వంలో పొన్నం రవిచంద్ర, ఐనంపూడి శ్రీలక్ష్మి నిర్మించిన “ఏకాంతవాసి” లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.సదాశ్రీ స్వాగోతోపాన్యాసం చేసిన ఈ కార్యక్రమంలో కె. లక్ష్మి గౌతమ్ వందన సమర్పణ చేయాగా, సయ్యద్ ముజఫర్, చెన్న అనిల్ కుమార్, అన్నవరం దేవేందర్, గాజోజు నాగభూషణం, కందుకూరి అంజయ్య, తంగెడ అశోక్ రావు, సురేష్ దామెరకుంట శంకరయ్య, శ్రీమతి తోట నిర్మల, పి.ఎస్. రవీంద్ర, గజేందర్ రెడ్డి, వైరాగ్యం ప్రభాకర్, జితేందర్, కాసు మహేందర్ రాజు, తదితరులు పాల్గొన్నారు



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 6 జూలై 2025



# గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు మృతి

**- సంతాపం వ్యక్తం చేసిన కేటీఆర్, బండి, పొన్నం, ఆది, కేకే**

**- నివాళులర్పించిన పట్టణ ప్రముఖులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గర్దాస్ ప్రసాద్ శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. శనివారం తెల్లవారుజామున గుండెలో నొప్పి రాగా హుటాహుటిన సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్య చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. కరీంనగర్ చేరుకునే లోపే ఆయన మృతి చెందారు. మృతుడు ప్రసాద్ కు భార్య,ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

**- సంతాపం వ్యక్తం చేసిన ప్రముఖులు**

సీనియర్ జర్నలిస్ట్ గురుదాస్ ప్రసాద్ మృతి పట్ల మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.చిన్న వయసులోనే ప్రసాద్ అకాల మరణం చెందడం పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది





శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డిలు ప్రసాద్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ప్రసాద్ కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉంటామని వారు వెల్లడించారు.

**- నివాళులర్పించిన సిరిసిల్ల ప్రెస్ క్లబ్**

సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్ మృతి పట్ల సిరిసిల్ల ప్రెస్ క్లబ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్తో పాటు సీనియర్ జర్నలిస్టులు కరుణాల భద్రాచలం, టి వి నారాయణ, ఊరడి మల్లికార్జున్ లతోపాటు సిరిసిల్ల జిల్లా జర్నలిస్టులు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్న వయసులోనే అకాల మరణం చెందిన గర్దాస్ ప్రసాద్ కుటుంబ సభ్యులకు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని వెల్లడించారు.

**- జర్నలిస్టుకు నివాళులర్పించిన సిరిసిల్ల ప్రముఖులు**



సిరిసిల్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గురుదాస్ ప్రసాద్ ప్రతిపట్ల సిరిసిల్ల పట్టణ ప్రముఖులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రసాద్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీటీ నరసింహారావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్,వైద్య శివ ప్రసాద్, కోడం అమర్, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి, పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ, లతోపాటు పలువురు రాజకీయ నాయకులు అధికారులు ప్రముఖులు జర్నలిస్టు ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులర్పించారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు...

**- ఆయిల్ ఫామ్ మొక్కలు నాటుతున్న రైతులకు అవగాహన - జిల్లా ఉద్యానవన అధికారి లత**

**సూర్య గంభీరావుపేట**

నీటి వసతులు ఉన్న వ్యవసాయ క్షేత్రాల్లో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తే రైతులు ఎక్కువ లాభాలు పొందవచ్చని సిరిసిల్ల జిల్లా ఉద్యానవన అధి. కారి లత అన్నారు. శనివారం గంభీరావుపేట మండలం లింగన్నపేటలో ఉద్యానవన వ్యవసాయ శాఖఅధికారులు ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించి ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. జిల్లా ఉద్యానవని అధికారి లత మాట్లాడుతూ జిల్లాలో 2102 ఎకరాలలో పైగా ఆయిల్ ఫామ్ సాగు అవుతుందన్నారు. మండలంలో ఇప్పటివరకు 128 ఎకరాల్లో సాగు అవుతుందని,ఈ సంవత్సరం 2000 ఎకరాలతో లక్ష్యంతో ముందుకు వెళు_న్నామని తెలిపారు.



**- పంటకు మద్దతుగా ప్రభుత్వం సహాయం**

సర్వలేలో ఒక్కో ఆయిల్ మొక్క ధర 193 రూపాయలు ఉండగా కేవలం 20 రూపాయలకు మాత్రమే ప్రభుత్వం అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంట నిర్వాహణ ఖర్చుల కోసం ఎకరాకు 4200 చొప్పున నాలుగేళ్ల పాటు ప్రోత్సాహకంగా అందించబడుతుందన్నారు.

**- నమ్మకమైన మార్కెట్ హామీ**

ప్రభుత్వం బైబ్యాక్ అగ్రిమెంట్ ద్వారా రైతుల ఉత్పత్తిని నేరుగా కొనుగోలు చేస్తుందని, ప్రతినెల పారదర్శకంగా ధరను ప్రభుత్వమే నిర్ణయిస్తుం దనీ ఉద్యాన అధికారి లత పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ అధికారి లోకేష్, వ్యవసాయ అధికారులు సాయి తేజ, ప్రవీణ్, ప్రీ యూనిక్ మేనేజర్ ప్రేమ్ సాయి రెడ్డి, ఆఫీసర్ హరీష్, రైతులు కమలాకర్ రెడ్డి, రంగారావు తదితర రైతులు పాల్గొన్నారు.ఆయిల్ ఫామ్ మొక్కలు నాటాలనుకున్న రైతులు ఉద్యానవన శాఖ అధికారులను గాని, వ్యవసాయ శాఖ అధికారులను గాని, ప్రియునిక్ అధికారులను గాని సంప్రదించగలరని పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్కు 7396667181 సంప్రదించాలని అన్నారు.

# ఓటర్ లిస్టు నుండి మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పేరు తొలగింపు

**- చెన్నమనేని గృహానికి నోటీసులు అతికించిన అధికారులు**

**సూర్య వేములవాడ**

మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు ఓటర్ లిస్టు నుండి ఓటు హక్కును తొలగిస్తూ వారి స్వగృహానికి ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి సిబ్బంది నోటీసులు అతికించారు. గత కొన్నీ రోజుల క్రితం పౌరసత్వ వివాదం కేసులో ఉన్నత న్యాయస్థానం భారతదేశ పౌరుడు కాదు అని జర్మనీ పౌరుడు అని నిర్ధారిస్తూ ఇచ్చిన విషయం విధితమే. 2009లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెన్నమనేని రమేష్ బాబు భారతీయుడు కాదని అతను అక్రమ మార్గాల ద్వారా ఓటర్ జాబితాలో పేరు నమోదు



చేసుకుని ఓటు హక్కు పొందాడని దానిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా వారు విచారణ చేపట్టి రమేష్ బాబు భారతీయ పౌరుడు కాదని జర్మనీ పౌరుడు అని తీర్పు ఇవ్వడం జరిగింది. గతంలో 2013లో హై కోర్టు రమేష్ బాబు ఓటర్ జాబితాలో అక్రమంగా తన పేరును నమోదు చేసుకున్నట్లుగా తీర్పు ఇచ్చారు. రాష్ట్ర హైకోర్టు చెన్నమనేని రమేశ్ జర్మనీ పౌరుడైనని నిర్ధారించినందున ఎన్నికల ఓటర్ జాబితా నుండి ఫామ్ 7 ప్రకారం పేరును తొలగిస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే జూలై 02 తేదీ లోపు సమాధానం ఇవ్వాలని వేములవాడలోని నివాసానికి ఇటీవల రెవెన్యూ అధికారులు నోటీస్ అంటించారు.

## నిరుపయోగంగా బస్ షెల్టర్...

**- చెట్ల కొమ్మలు, చెత్తాచెదారంతో నిండిన వైనం**

**- పట్టింపు లేని అధికారులు**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని నర్మాల మానేరు క్యాంపు ప్రయాణ ప్రాంగణం నిరుపయోగంగా మారింది. బస్ షెల్టర్ ముందు చెట్ల కొమ్మల కుప్ప వేసి తీసివేయడం మాత్రం అధికారులు మర్చిపోయారు. దీంతో బస్ షెల్టర్ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో ప్రయాణికులు ఎండా వానకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో పాములు విష పురుగులు తిరిగే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు చెట్ల కొమ్మలు పిచ్చి మొక్కలు తొలగించి బస్సు షెల్టర్ వినియోగంలోకి తేవాలని ప్రయాణికులు స్థానికులు కోరుతున్నారు.

## బీజేపీ నేత ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు

**- రక్తదానం, రాజన్నకు కోడె మొక్కు చెల్లించిన బీజేపీ శ్రేణులు**

**సూర్య వేములవాడ**



భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ 65వ జన్మదిన వేడుకలను శనివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం రాజన్నకు 65 కొల్లగాలతో రాజన్నకు మొక్కు చెల్లించి 65 కిలోల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 20 మందితో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## గోరింటాకుతో రోగాలు దూరం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఆషాడమాసం సందర్భంగా శనివారం పాఠశాలలోని విద్యార్థినిలకు గోరింటాకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ మన భారతదేశ సంప్రదాయమైన ఈ ఆషాడమాసంలో గోరింటాకు చేతులకు, కాళ్లకు పెట్టుకోవడం వల్ల జూన్, జూలై మాసంలో వచ్చే వాతావరణ మార్పులకు మానవ శరీరంలో వచ్చే మార్పులకు సమతుల్యంగా ఉంచడానికి, క్రిమికీటకాల నుండి రక్షణ పొందడానికి ఈ గోరింటాకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా బండి దేవేందర్ యాదవ్ ఎన్నిక

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా బండి దేవేందర్ యాదవ్ ఎన్నికలలో విజయం సాధించారు.ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.యాదవ సంఘం అభివృద్ధికి, యాదవుల ఐక్యతకు కృషి చేయాలని తెలిపారు.

### త్రిశక్తి మాత దేవాలయంలో

# వారాహి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి హెూమం

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాత కు శుక్ర వారం రాత్రి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ గణ పతి,చండీ,వారాహి రుద్ర హెూమం నిర్వహిం చారు.వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని,కోరిన కోరికలు నెరవేరు తాయని నమ్ముతారు.ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు నవరాత్రులు నిర్వహి స్తామని జూలై 5 నాడు వారాహి మాత నిమ జ్జనం జరుగుతుంది.వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు.వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వస స్తారు.ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు.గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు



కటుకం గణేష్,ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మ వారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుత న్నాయని వారు తెలిపారు.వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటు న్నారని వారు పేర్కొ న్నారు.దసరా నవరాత్రుల కు,వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని,ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తా రని,వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం,నైవేద్యం అభిషేకం హెూమం ఉంటా యని,సూర్యాస్త సమయములో పూజ కార్యక్ర మాలు జరుపుకుంటారని వారు తెలిపారు.అలాగే జులై 5న అమ్మవారిని ప్రజల,భక్తుల సమక్షంలో నిమజ్జనం చేయబడునని ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ,అధ్యక్షులు కటుకం గణేష్,ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్,కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్,నవీన్ నవదుర్గ మండలి సభ్యు లు సంకు అశోక్,కటుకం గంగారాం,చింతకింది సత్యనారాయణ,కార్తీక్,ప్రవీణ్,రాము,కళ్యాణ్,వెంక టేష్ తదితరులు పాల్గొన్నారు.



## పియం కిసాన్ పథకంకు ఆధార్ బ్యాంక్ లింక్ కేవైసి తక్షణం పూర్తి చేయాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి పథకం ద్వారా అర్హత కలిగిన రైతులకు ప్రతి సంవత్సరం రూ.6,000/- ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం అంది స్తోందని, అయితే ఈ పథకం ప్రయోజనాలు పొందేందుకు రైతులు తమ ఆధార్ నంబర్‌ను బ్యాంక్ ఖాతాతో లింక్ చేయాలని,ఎలక్ట్రానిక్ కేవైసి, ఈ కేవైసి, ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ శనివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో సూచించారు.ప్రస్తుతం జిల్లాలో 4,382 మంది రైతుల బ్యాంక్ ఖాతాలు ఆధార్ లింక్ కాలేదని, 2,559 మంది రైతులు ఈ కేవైసి పూర్తి చేయలేదని,ఈ లోపాల వల్ల పియం కిసాన్ నిధుల విడుదలకు ఆటంకం ఏర్పడుతోందన్నారు.రైతులు తక్షణమే మీ బ్యాంక్ లో స్థానిక వ్యవస్థాయవస్థిరణ అధికారులను సంప్ర దించాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలు పూర్తయిన రైతుల ఖాతాల్లో మాత్రమే రాబోయే పీఎం కిసాన్ వాయిదాలు జమ అవుతాయని. రైతులు గమనించి త్వరగా తమ తమ బ్యాంక్‌లో ఆధార్ లింకు చేయించుకోవాలని పేర్కొంటున్నారు.

## తపోవన్ హైస్కూల్లో గోరింటాకు సంబరాలు

**సూర్య జగిత్యాల**





ఆషాడ మాసం సందర్భంగా జిల్లా కేంద్రంలోని తపోవన్ హై స్కూల్లో గోరింటాకు సంబరాలు జరిగాయి. పాఠశాలలోని విద్యార్థులు అందరూ గోరింటాకు చేతులకు అలంకరించుకున్నారు. కరెస్పాండెంట్ గోరింటాకు విశిష్టతను మన సాంప్రదాయాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఇట్టి కార్య క్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు తమ ఆటపాటలతో అందరినీ అలరించారు.కార్యక్రమంలో కరెస్పాండెంట్ అను మల్ల శ్యామ్, ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూలై 9 సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**- భూమేశ్వర్ పిలుపు**

**సూర్య పెగడపల్లి**



పెగడపల్లిలో కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని, అందు కు నిరసనగా జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు రూ.26,000 కనీస వేతనం, పాత పెన్షన్ పునరుద్ధరణ, స్కీన్ వర్కర్స్‌కి ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి లబ్ధులు, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర తదితర డిమాండ్ల సాధన కోసం ఐక్య పోరాటం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, రాచర్ల సురేష్, గుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న స్వాములు

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని శ్రీశ్రీశ్రీ మాధవా నంద సరస్వతి (తొగుటస్వామి), శ్రీశ్రీశ్రీ మదుసూ దానంద మహా స్వామి (తొగుట ఆశ్రమం) ఉత్తర పీఠం వార్లు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థానం పక్షాన వారికి మేల తాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ వేద పండితులు అర్చకులతో కలిసి స్వామివారి శేష వస్త్రం, ప్రసాదం, చిత్రపటాలను అందజేశారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ధర్మకర్తల మండలి సభ్యులు గుడ్ల రవీందర్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, స్తంభం కాడి గణేష్, ఒజ్జల సౌజ న్య నరేందర్ దేవస్థానం సూపరింటెండెంట్ ధ్యావల్ల కిరణ్, వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసచార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచారి, దేవస్థానం అర్చకులు, సిబ్బంది, స్వామి వారి శిష్య బృందం పాల్గొన్నారు.

## చదువుతోపాటు సంస్కారం అందించాలి

**- గీతా విద్యాలయం అధ్యక్షుడు డాక్టర్ చింత రమేష్**

**సూర్య జగిత్యాల అర్బన్**



విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం అందిస్తేనే అది నిజమైన విద్య అని గీతా విద్యాలయం అధ్యక్షుడు డాక్టర్ చింత రమేష్ అన్నారు. సర స్వతీ విద్యాపీఠం అనుబంధ గీత విద్యాలయం పాఠశాల 1995-96 బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థులు పాఠశాలకు రూ.ఒక లక్ష విలువైన డెస్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ చింత రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలు కేవలం ర్యాంకుల సాధన కోసం మాత్రమే పాకులాడుతున్నాయని, ఒక్క సరస్వతీ విద్యాపీఠం అనుబంధ గీతా విద్యలయం పాఠశాలలో మాత్రమే చదువుతోపాటు సం స్కారం, క్రమశిక్షణ, దేశభక్తి లాంటి లక్షణాలు అలవాడతాయని తెలిపారు. సంస్కారం లేని చదువు వ్యర్థమని ప్రతి ఒక్కరు చదువుతోపాటు సంస్కారం, క్రమశిక్షణను అలవర్చుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్నమనేని అశోకరావు, బండారి కమలాకర్ రావు, తాళ్ల పెల్లి లక్ష్మణరావు, అనంతుల కిషోర్, గడ్డం మహిపాల్ రెడ్డి, కంది రాజేశం, కట్టా చంద్రశేఖర్, బెజ్జంకి సంపూర్ణ చారి, జిట్టవేణి అరుణ్ కుమార్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు

**- మున్సిపల్ కమీషనర్ రవీందర్**

**సూర్య కోరుట్ల టౌన్**



100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ పలు వార్డులలో జరుగుతున్న పారిశుద్య పనులను మరియు డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలిం చడం జరిగింది.మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పలు వార్డుల లో తడి చెత్త పొడి చెత్త హానికార చెత్త గురించి అవగాహన కల్పించడం జరి గింది.23వ వార్డులో మిషన్ భగీరథ వాటర్‌లో క్లోరినేషన్ లెవెల్స్ పరిశీలిం చడం జరిగింది.మురికి కాలువలను శుభ్రం చేస్తూ రోడ్డుకు ఇరు వైపులా ఉన్న పిచ్చి మొక్కల్ని తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్,డిఈ సురేష్,సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్,అశోక్,పర్యవేక్షణ అధికారులు,వార్డ్ ఆఫీసర్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని పరామర్శించిన మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు

**సూర్య-కథలాపూర్**



మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావును హైదరాబాద్‌లోని నివా సంలో శనివారం మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు లోక బాపురెడ్డి పరామర్శిం చారు. స్వల్ప అస్వస్థతకు గురై హాస్పిట ల్‌లో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కెసిఆర్‌ను కలిసి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మర్యాద పూర్వకంగా కలిశారు.

## పకడ్బందీగా ఓటరు సర్వే నిర్వహించాలి

**- జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ గౌడ్**

**సూర్య,రాయికల్**

గ్రామ,పట్టణ ప్రాంతాల్లో పకడ్బందీగా ఓటరు సర్వే నిర్వహించాలనీ జగి త్యాల ఆర్డీఓ మధుసూదన్ గౌడ్ అన్నారు.రాయికల్ మండలములోని బూత్ ఎంపిడిఓ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ డివిజల్ అధికారి పులి మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క బిఎల్ఓ ఇంటింటికి వెళ్లి సర్వే చేసి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్‌గా నమోదు చేయిం చాలని, మరణించిన వారి పేరు తొలగించాలని,ఓటర్ లిస్టులో ఏమైనా తప్పులు ఉన్నట్లు అయితే వాటిని సవరించాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ యస్.నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి, ఎన్నికల శిక్ష కులు, అంగన్వాడి ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం పథకాల్లో జర్నలిస్టులను భాగస్వామ్యం చేస్తాం

**- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**సూర్య,మంథని రూరల్**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్ట్ లను ప్రభుత్వ పథకాలలో భాగస్వాములను చేసామని,వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వపరంగా తనవంతుగా కృషి చేస్తానని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.శనివారం మంథని ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని.ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులు అందరికీ భాగస్వామ్యం కల్పిస్తామన్నారు. రాజకీయాలకతీతంగా పాత్రికేయులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.పత్రికలు ప్రజలకు వారధిగా పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజల సంక్షేమం ఈ ప్రాంత అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై పాత్రికేయులు తమ ఆలోచన విధానాన్ని వార్తల రూపంలో అందజేయాలని కోరారు.మంథని ప్రాంత జర్నలిస్టుల సమస్యల కోసం తాను రాజకీయాలకు వచ్చినప్పటి నుంచి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో వారి అభివృద్ధి కోసం అనేక విధాలుగా సహకరించానన్నారు.మంథనిలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సీఎస్ఆర్ నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. పాత్రికేయులకు ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాస్ పథకాల మంజూరు కోసం కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇటీవల టియుడబ్ల్యూజే జిల్లా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్,కోశాధికారి తగరం రాజు, కార్యవర్గ సభ్యులు లక్కాకుల నాగరాజులను శాలువాలతో మంత్రి శ్రీధర్ బాబు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్,ఉపాధ్యక్షులు బర్ల సంపత్,ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం అంజిబాబు,ప్రెస్ క్లబ్ సభ్యులు అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాబు, పెండ్యాల రామ్ కుమార్,బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, లింగాల సురేష్, దొరగొర్ల రవీందర్, కేసారపు రవి, బండారి సమ్మయ్యలు పాల్గొన్నారు.

# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

**- జీఎంలు నరేంద్ర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక విటిసిలోని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించిన ఉచిత సోలార్ టెక్నీషియన్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని, శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని, సమీప గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి అవకాశాలు పెంచడానికి సింగరేణి సంస్థ సిఎస్ఆర్లో బాగంగా ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, భవిష్యత్తులో సోలార్ విద్యుత్ కు చాలా ప్రాధాన్యత ఉందని, ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో సుమారు 38 కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ, వీటిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం బండి సత్యనారాయణ, మేనేజర్ సుజీత్, డివైఎస్ఇ శ్రీనివాస్, శిక్షకులు అశోక్, అభ్యర్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను నమ్ముకున్న వారికేది గుర్తింపు..?

**- యువజన కాంగ్రెస్ నాయకుల ఆందోళన**

**సూర్య, ఎలిగేడు**



కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు కరువైందని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోట శ్రీకాంత్, నాయకులు న్యాతరీ సంపత్, జానీ, గంధం విక్రమ్, ఓదెలు, నంబయ్య, వెంకటేష్, మల్లేష్ పేర్కొన్నారు.ఎలిగేడు బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం ముందు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కోసం ప్రతి ఒక్కరం సొంత పనులను పక్కనపెట్టి కష్టపడి పని చేశామని అన్నారు.గత ఎన్నికల ముందు పార్టీలో చేరిన వారు తమను అణగదొక్కేందుకు చూస్తున్నారని తెలిపారు. ఈ నాయకులే గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తమను అనేక ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేశామని తెలిపారు. పార్టీలో సమితి స్థానం కల్పించి తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ బాసరలో ప్రవేశం

**- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ పోశయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు బాసరలోని ట్రిబుల్ ఐటీలో ప్రవేశం పొందడం పట్ల ప్రిన్సిపాల్ పోచయ్యతో పాటు వైస్ ప్రిన్సిపాల్ ఆకుల రమేష్, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. మల్యాల మోడల్ స్కూల్లో చదివిన ఆర్ సహస్ర వర్షిని, జి వేదప్రియ, దశరథి విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐటీలో ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పోచయ్య, వైస్ ప్రిన్సిపాల్ రమేష్‌లు మాట్లాడుతూ విద్యార్థులు విద్యాపట్ల చూపించిన ఆసక్తి, వారి పట్టుదల కృషికి ఈ విజయం నిదర్శనం అన్నారు. ముగ్గురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీలో ప్రవేశం పొందడం పట్ల మోడల్ స్కూల్ గణనీయమైన విజయం సాధించిందని, పాఠశాల స్థాయిని ప్రతిబింబిస్తుందని, వారి ద్వారా మా పాఠశాల ఉపాధ్యాయ బృందం వారి తల్లిదండ్రులు ఆయా గ్రామస్తులు గర్వపడుతున్నామని పేర్కొన్నారు. ట్రిబుల్ ఐటీ విద్యాసంస్థలో ప్రవేశం చాలా పోటీ తత్వంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ మా విద్యార్థులు ప్రతిభ కనబరిచి ట్రిబుల్ ఐటీలో ప్రవేశం పొందడం అభినందనీయమన్నారు. మా పాఠశాలలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి అవకాశాలు కలగాలని విద్యతోపాటు విలువలపై దృష్టి పెట్టి విద్యా విధానం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత 10వ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి సీట్లు సాధించాలని సూచించారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో నోబెల్ హై స్కూల్ విద్యార్థినికి సీటు

**సూర్య - పెద్దపల్లి రూరల్**




మండలంలోని పెద్దకల్వల నోబెల్ హై స్కూల్ లో 10వ తరగతి పూర్తిచేసుకొన్న పల్లెర్ల అంజలి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. 10వ తరగతిలో 581 మార్కుల ఆధారంగా ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించింది.బాసరలో సీటు సాధించటం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మోహన్ రాజా, ప్రిన్సిపల్ ప్రణీత, ఉపాధ్యాయులు రమేష్, వెంకట్, షబానా, సంపత్‌లు అంజలిని అభినందించారు.

## న్యాయవాది కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది దేశోపంతుల కృష్ణమూర్తి ఇటీవల మృతి చెందగా ఆదివారం పెద్ద కర్మ సందర్భంగా ఆయన కుమారులు న్యాయవాది ప్రబోధ్ కుమార్, డెంటల్ డాక్టర్ సతీష్ కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. సీనియర్ న్యాయవాదిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు దామోదర్ రావు, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, వల్స నీలయ్య, సత్తయ్య పురం ప్రేం చందర్ రావులతో పాటు పలువురు న్యాయవాదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులు బాసర ఐఐఐటీకి ఎంపిక

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బాసర ఐఐఐటీ కళాశాల ప్రవేశానికి ఎంపిక అయ్యారని ప్రిన్సిపల్ రాజ్ కుమార్ తెలిపారు. ఆదర్శ పాఠశాలకు చెందిన పూరెల్ల అంజనీ సిద్ధార్థ్, తమ్మనవేన రమ్యశ్రీ 2024-25 సంవత్సరానికి గాను పదవ తరగతిలో సిద్దార్థ్ 566/600, రమ్య శ్రీ 563/600 అత్యుత్తమ మార్కులు సాధించి తెలంగాణ ప్రతిష్టాత్మక బాసర ఐఐఐటీ ఇంటిగ్రేటెడ్ ఇంటర్, ఇంజనీరింగ్ కళాశాలకు ఎంపిక కావటం జరిగిందని, విద్యార్థుల ఎంపికకు కృషి చేసినటువంటి ఉపాధ్యాయ బృందానికి ఎంపిక అయిన విద్యార్థులను ప్రిన్సిపల్ రాజ్ కుమార్ అభినందించారు రానున్న రోజుల్లో ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు మరిన్ని బాసర ఐఐఐటీ సీట్లు సాధించడానికి కృషి చేస్తామని తల్లితండ్రులకు హామీ ఇస్తున్నామని అయన అన్నారు.

## బీజేపీ మండల కమిటీ ఎంపిక

**సూర్య - పెద్దపల్లి రూరల్**



బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆదేశాల మేరకు శనివారం పెద్దపల్లి రూరల్ మండల కమిటీనీ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా సబ్బు మల్లయ్య, మేడగోని సదయ్య, శిరిశెట్టి కృష్ణ మోహన్, నాంసాని రాజయ్య, ప్రధాన కార్యదర్శులుగా పడాల శ్రీధర్, మామిడి ఉమేష్, కార్యదర్శులుగా ఇల్లందుల అంజి బాబు, రెడ్డి శ్రీకాంత్, శిలారపు మహేష్, బానావత్ సరిత, కోశాధికారిగా భూషణవేణి ఉపేంధర్, వీరితో పాటు 35 మందిని మండల కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు పేర్కొన్నారు.

# నేడు 'ఖని'లో మంత్రి వివేక్‌కు సన్మానం

## - ఇట్టి సన్మాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దూరం!

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఇక్కడి ఆయన అభిమానులు, ఆయన సామాజిక వర్గానికి చెందినవారు, కొంతమంది ఐఎన్‌టియుసి నాయకులు సంయుక్తంగా సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం గోదావరిఖని పట్టణంలో ఏర్పాటు చేశారు. అయితే ఈ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ పేరిట శనివారం సాయంత్రం ఒక ప్రకటన వెలువడింది. అందులో స్థానిక శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు సమాచారం ఇవ్వకుండా మంత్రి వివేక్ సన్మాన కార్యక్రమాన్ని చేయడం కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను అవమానపరిచే విధంగా ఉందంటూ సంచలన ఆరోపణ చేశారు. కాంగ్రెస్ పార్టీ పేరు మీద ఎమ్మెల్యేగా గెలిచి, మొన్నటికి మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో వివేక్ తనయుడు వంశీకృష్ణ ను ఎంపీగా గెలిపించుకుంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే అనే విషయాన్ని వారు మర్చిపోవడం బాధాకరమని అందులో పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు, పార్టీ జిల్లా అధ్యక్షుడికి సమాచారం ఇవ్వకుండా సన్మాన కార్యక్రమాన్ని చేపట్టడం కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిలే ప్రమాదం ఉందని రాజేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సన్మాన



కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పార్టీ కార్యకర్తలు ఇట్టి విషయాన్ని గమనించాలంటూ ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అయితే ఈ విషయాన్ని పక్కన పెడితే మొన్నటి ఎంపీ ఎలక్షన్ల వరకు మంత్రి వివేక్ తో పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు అందరూ కలిసికట్టుగా ఉండి ఎంపీగా వంశీకృష్ణను గెలిపించుకున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉంది ఆ తర్వాత ఏం జరిగిందో ఏమో తెలియదు గానీ కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల సందర్భంగా ఫ్లెక్సీలలో ఎంపీ వంశీకృష్ణ ఫోటో లేదంటూ తలెత్తిన వివాదం కాస్త కాంగ్రెస్ పార్టీని అతలాకుతలం చేసిందనే చెప్పుకోవచ్చు. ఆ తర్వాత దళిత సంఘాలు ఎంపీ గడ్డం వంశీకృష్ణను అవమానించారంటూ రోడ్డు ఎక్కడమే కాకుండా, ఎస్సీ కమిషన్ కు కూడా ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో మంత్రి శ్రీధర్ బాబును బదనాం చేయడమే కాకుండా, ఇరుకునపెట్టే కార్యక్రమాలు కూడా జరిగాయనేది బహిరంగ రహస్యం. ఆ తరువాత అనూహ్యయ పరిణామాల మధ్య జరిగిన మంత్రివర్గ విస్తరణ లో వివేక్ కు మంత్రి పదవి రావడం, దీంతో మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తో పాటు మరికొంతమంది ఎమ్మెల్యేలు కూడా వివేక్ ను వ్యతిరేకిస్తున్నట్లు పొలిటికల్ సర్కిల్ లో ప్రచారం జరుగుతోంది. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తదుపరి చెన్నూరు నియోజక వర్గానికి వివేక్ వెళుతున్న సమయంలో గోదావరి ఖని పట్టణ శివారులో ఉన్న ఆయన తండ్రి జి.వెంకటస్వామి(కాకా) విగ్రహానికి పూలమాల వేసి నివాళి ఘటించి వెళ్లారు. అయితే ఈ సమయంలో స్థానికంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఉన్నప్పటికీ మంత్రికి ఆహ్వానం పలకలేదు. ఇప్పుడు ఏకంగా గోదావరిఖని పట్టణంలోని ఆర్.కే గార్డెన్స్ లో సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని వివేక్ సామాజిక వర్గమైన మాల సామాజిక వర్గం, కొంతమంది ఐఎన్ టియుసి నాయకులు సంయుక్తంగా నిర్వహించడం పై స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అయోమయం నెలకొంది. ఇటువంటి ప్రతికూల పరిస్థితుల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి సన్మాన మహోత్సవ కార్యక్రమం అనంతరం రామగుండం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీలో జరగబోయే పరిణామాలు ఏ విధంగా ఉంటాయో అనే చర్చ పొలిటికల్ సర్కిల్ లో జోరుగా జరుగుతోంది.

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల చరిత్ర విభాగధిపతి

# డా. నాజియా రెహమాన్‌కి పీహెచ్.డి. అవార్డు ప్రదానం

## - హైదరాబాద్ రాష్ట్రంలో మహిళల విద్య (1911-1948)పై పరిశోధన

**సూర్య కరీంనగర్**

తెలంగాణ రాష్ట్రానికి చెందిన డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వారి నుంచి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల చరిత్ర విభాగధిపతి డా. నాజియా రెహమాన్‌కి "హైదరాబాద్ రాష్ట్రంలో మహిళల విద్య (1911-1948)" అనే అంశంపై చేసిన పరిశోధనకు పీహెచ్.డి. బిరుదు ప్రదానం చేయబడింది. ఈ పరిశోధనను చరిత్ర విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ ఈ.సుధా రాణి పర్యవేక్షణలో నిర్వహించారు.హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలనలో మహిళల విద్యా స్థితిగతులపై సుదీర్ఘ పరిశోధన జరిగింది.ఈ కాలంలో మహిళల విద్య అనేది చాలా క్రమంగా, నెమ్మదిగా అభివృద్ధి చెందింది.ప్రారంభదశలో మహిళలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవి.మహిళల



విద్య అభివృద్ధికి బహుళ సామాజిక ఆందోళనలు, మహిళా ఉద్యమాలు కూడా ప్రభావితం చేశాయి.ఈ పరిశోధన ముఖ్యంగా నాటి సామాజిక, సాంస్కృతిక పరిస్థితుల్లో మహిళల విద్యాబవిష్యత్తు నిర్మాణాన్ని విశ్లేషిస్తుంది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి డా.నాజియా రెహమాన్‌ని హృదయపూర్వకంగా అభినందించారు.అలాగే ఈ విజయాన్ని పురస్కరించుకొని అభినందనలు తెలిపినవారు. వైస్ ప్రిన్సిపాల్ రాజి రెడ్డి, డా.శ్రీనివాస్ రెడ్డి, పరీక్ష నియంత్రణాధికారి, డా.రజని దేవి మహిళా సాధికారత కేంద్రం, డైరెక్టర్,డా.నల్ల మనోజ్ కుమార్, డా.విద్య అకడమిక్ కోఆర్డినేటర్, డా.సతీష్ అడషనల్ కంట్రోల్ అఫ్ ఎగ్జామ్స్, డా.బుంగ తిరుపతి అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.డా. నాజియా ఈ విజయం కళాశాలకి గర్వకారణంగా భావించబడింది. మహిళల విద్య, చరిత్ర రంగాలలో ఆమె చేసిన పరిశోధన భవిష్యత్‌లో చాలా మంది విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నాము అని అన్నారు.

## బీసీ మహనీయుల జయంతి, వర్ధంతులపై అధికారుల వివక్ష తగదు

**- గుంజపడుగు హరిప్రసాద్**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా అధికారులు బీసీ యోధుల వర్ధంతి కార్యక్రమాల్లో వివక్ష చూపడం తగదని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ విమర్శించారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా బీసీ నేతలను అవహేళన చేయడాన్ని ఖండించారు. కొన్ని కులాలవారిని మాత్రమే ఆహ్వానించి, మిగిలిన బడుగు వర్గాలను అపహాస్యం చేయడం తీవ్రంగా పరిగణించామని తెలిపారు. ఇటువంటి వివక్షతకు పాల్పడిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేదంటే కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## సచివాలయం ముట్టడిపై అరెస్టులను నిరసిస్తూ డివైఎఫ్ఐ ఆందోళన

**సూర్య కరీంనగర్ టౌన్**




డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో సచివాలయం కార్యక్రమాన్ని అడ్డుకుని, నాయకులను అరెస్టు చేసిన విధానాన్ని ఖండిస్తూ తెలంగాణ చౌక్‌లో నిరసన తెలిపారు. డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. తిరుపతి మాట్లాడుతూ, ఉద్యోగ భర్తీ, నిరుద్యోగ భృతికి హామీలు ఇచ్చి తప్పుదోవ పట్టించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.జాబ్ క్యాలెండర్ అమలు, యువ వికాస్ పథకాన్ని అమలు చేయకపోవడాన్ని ఆయన నిరసించారు. శాంతియుతంగా ముట్టడికి ప్రయత్నించిన నాయకులను పోలీసులెందుకు అక్రమంగా అరెస్టు చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజు నాయక్, అశోక్, బాపు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సాలో ముగిసిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్, ఎంబీఏ విద్యార్థులకు శనివారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ముగిసింది. ప్రముఖ కంపెనీలు ఫాక్స్ కాన్, రైటర్, తేజస్ నెట్వర్క్, ముత్తూట్ ఫైనాన్స్, టాటా టెలి సర్వీస్, టీం లీస్, జెన్ టెక్నాలజీస్, ప్రీమియర్ ఎనర్జీ వారు కళాశాలను సందర్శించి క్యాంపస్ సెలెక్షన్స్ నిర్వహించారు. ఇందులో 200 మందికిగాను 118 విద్యార్థులు ఏంపిక కావడం జరిగిందని కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులను ఎంపిక చేయుట నిమిత్తం వచ్చినటువంటి కంపెనీలకు ప్రత్యేక కృతజ్ఞత తెలియజేశారు. డైరెక్టర్ నవత మాట్లాడుతూ తమ కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల నైపుణ్యం పెంపొందించడంతో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల హుజురాబాద్ ప్రాంతంలో మృతి చెందిన పలువురి కుటుంబాల ఇంటికి హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి శనివారం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, నాయకులు గందె శ్రీనివాస్, కొంద్ర నరేష్, మక్కపల్లి కుమారస్వామి, కొయ్యడ కమలాకర్ గౌడ్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## చందుర్తి సింగల్ విండోలో వనమహోత్సవం

**సూర్య చందుర్తి**




అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసి సిడైరెక్టర్ జలగం కిషన్ రావు, ఉపాధ్యక్షులు పుల్కం మోహన్, డైరెక్టర్లు మొగిలి రవి,పులకం లచ్చయ్య, సీఈవో స్వర్గం శ్రీ వర్ధన్, కార్యాలయ సిబ్బంది,లక్కర్సు రాజేశం, నలమాస్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భగవతి, ఆర్విన్ ట్రీ లలో విద్యార్థి పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవము

**సూర్య కరీంనగర్**



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఎంతో కీలకం, ముఖ్యంగా మన దేశంలోని ఎన్నికల సరళికి ప్రపంచ వ్యాప్తంగా ప్రధానమైన స్థానం ఉంది. ఈ అంశాన్ని సందర్భంగా చేసుకొని స్థానిక భగత్నగర్లోని భగవతి ఆర్విన్ ట్రీ పాఠశాలలో ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన పాఠశాల పాలకవర్గము ప్రమాణ స్వీకారోత్సవాన్ని శనివారం నిర్వహించా రు. పాఠశాలల హెడ్ బాయ్‌గా బి.సాత్విక్, ఎన్. అశ్మిత్ సింగ్, హెడ్ గర్ల్‌గా ఎన్నికైన కె. స్థితిక, సిహెచ్. అమృత వర్షినిలచే, పాఠశాలలోని గ్రూపులు అగ్ని, ఎలిక్సిర్, త్రిశూల్, కాస్మోస్, ప్రిథ్వి, వోవైసీన్ నుండి టీమ్ లీడర్ల చే పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు ప్రమాణస్వీకారాన్ని చేయించారు. అనంతరం పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు మాట్లాడుతూ ఎన్నికల సరళి ఏవిధంగా ఉంటుందో విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ప్రతి సంవ త్సరం ఎన్నికలను మరియు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక నాయకుడిని ఎన్నుకోవడానికి వారిలో ఏఏ అంశాలను పరిశీలనలోకి తీసుకోవాలో విద్యార్థులను ఎన్నికల ద్వారా తెలుస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎల్ఎండీ జెట్ స్కీ తరలింపుని అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్య కరీంనగర్



కరీంనగర్ లోయర్ మానేరు డ్యాం (ఎల్ఎండీ)లో ఉన్న జెట్ స్కీ స్కూటర్‌ను హైదరాబాద్ తరలించేందుకు పర్యాటక శాఖ ప్రయత్నించగా, బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసనకు దిగారు. స్కూటర్‌ను స్థానికంగా కొనుగోలు చేసినదిగా పేర్కొంటూ వెంటనే తిరిగి మానేరు డ్యాంలోకి తరలించాలని డిమాండ్ చేశారు. ఆందోళన నేపథ్యంలో పర్యాటకశాఖ అధికారులు స్కూటర్‌ను తిరిగి ఎల్ఎండీకి తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ, గంగుల కమలాకర్ హయాంలో మానేరు రివర్ ఫ్రంట్ పథకం ద్వారా అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు ఆ పర్యాటక ఆస్తులను దూరం చేయాలని చూస్తుండటం దురదృష్టకరమన్నారు. ఇటీవలి కాలంలో మానేరు నది వెలవెలబోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం రివర్ ఫ్రంట్ పనులను పునఃప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రజల ఆస్తులను కాపాడటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్‌తో పాటు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్, ఏవి రమణ, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మైనార్టీ శాఖ అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, ప్రధాన కార్యదర్శి వాజిద్ హుస్సేన్,పార్టీ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్,ఆరే రవి, జల్లోజి శ్రీనివాస్, నారదాసు వసంతరావు, నదీమ్, ఒద్నాల రాజు, పటేల్ సుధీర్ రెడ్డి,కొత్త అనిల్ కుమార్, బి ఆర్ ఎస్ వి నాయకులు చుక్క శ్రీనివాస్, నరేష్ రెడ్డి, నాయకులు ధీరజ్, ఉమాశంకర్, పలువురు బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవానీ అమ్మవారికి ఆలుగడ్డలు, కరివేపాకు మాలల అలంకరణ

సూర్య కరీంనగర్



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాఢ మాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని ఆలుగడ్డలు, కరివేపాకు మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజారులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటీ సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములపై ఆక్రమణలను తొలగించండి

- కమీషనర్ ప్రపుల్ దేశాయ్

సూర్య కరీంనగర్



కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ఫుట్‌పాత్, రోడ్డు ఆక్రమణలు, అక్రమ కట్టడాలు, అనధికార హోర్డింగ్స్ తదితర అంశాలపై కమిషనర్ ప్రపుల్ దేశాయ్ అధికారులతో చర్చించారు.ప్రభుత్వ భూములపై కట్టడాలను తొలగించేందుకు అధికారులకు సూచనలు చేశారు. ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి, నోటీసులు జారీ చేసి, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనధికారంగా ఉన్న హౌజ్ నెంబర్లు, ఫ్లెక్సీలు, ప్రకటన బోర్డులు తొలగించాలన్నారు. ఎల్ఆర్ ఎస్, డీటీఎఫ్ సమస్యలను వేగంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, పోలీస్, మునిసిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా

- ఒకరు బైండ్ ఓవర్

సూర్య కరీంనగర్

కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ శివారులో వాగు నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసిన ఒర్సు నర్సయ్య (35) అనే వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్-ట్రైలర్ ద్వారా ఇసుక రవాణా చేసిన నర్సయ్యను జూలై 5న తహసీల్దార్ ఎదుట కరీంనగర్ రూరల్ పోలీసులు హాజరుపర్చారు. తద్వారా నర్సయ్యను ఇకపై చట్ట విరుద్ధ చర్యలు చేపట్టకూడదని హెచ్చరించి, ఉల్లంఘన జరిగితే రూ. 1 లక్ష జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించేలా స్వంత పూచికత్తుపై బైండ్ ఓవర్ చేశారు.

## పోస్టర్‌ను ఆవిష్కరించిన కేంద్రమంత్రి బండి సంజయ్

సూర్య కరీంనగర్




సినీ గేయ రచయిత గుండేటి రమేష్ రచన, గానం, దర్శకత్వంలో రూపుదిద్దుకొన్న "ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతం పోస్టర్‌ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం రోజున కరీంనగర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకులు గుండేటి రమేష్ మాట్లాడుతూ ఈనెల 19 నుండి ఉమ్మడి కరీంనగర్ వైభవ షూటింగ్ ప్రారంభమవుతుందని, ఆగస్టు 2న గుండేటి మ్యూజిక్, మూవీస్ ద్వారా ఆల్బమ్ రిలీజ్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మాజీ కార్పొరేటర్ బండరమణ రెడ్డి,పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్, సి.బి.యస్.సి. పాఠశాలలో ఎన్నికల కార్యక్రమం

సూర్య కరీంనగర్



స్థానిక కొత్తపల్లి మండలం,పద్మనగర్ పారమిత హెరిటేజ్, సి.బి.యస్.సి. పాఠశాలలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి, సాంస్కృతిక రంగానికి లీడర్లను ఇ-బ్యాలెట్ విధానంలో ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా విద్యార్థులు విధులను నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాఠశాల అధినేత డా. ఇ.ప్రసాద్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకుని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సమాజంలో ఓటుకు ఉన్న ప్రాధాన్యతను, విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తులో ఈ విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహించినా ఆశ్చర్య పోనవసరం లేదని అన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, టి.యస్.వి. రమణ, వినోద్ రావు,హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి గురించి బండి సంజయ్‌కి వినతి పత్రం

సూర్య వీణవంక



సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని శనివారం కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్‌ని పాఠశాల సెక్రటరీ, హెడ్ మాస్టర్లు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నూతన భవన కాంపౌండ్ మూత్రశాల నిర్మాణం గురించి అలాగే పాఠశాల భవనం చేరుకోకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బంది గురవుతున్నారని, కాబట్టి స్కూల్ నిర్మాణం కొరకు తమ వంతు సహకారాలు అందజేయాలని, విద్యార్థి భవిష్యత్తును కాపాడాలని, నూతన భవనంతో పాటు ప్రహరీ గోడ, మూత్రశాల ఏర్పాటు చేయాలని వారు వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

**- అంబేద్కర్ భవనం నిర్మాణం కొరకు**

మండల కేంద్రంలోని 106 బూత్‌లో గల ఎస్సి కాలనీలో అంబేద్కర్ భవనం నిర్మాణం కొరకు శనివారం కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్‌కి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు తప్పకుండా మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు.

## దేశ రాజకీయాల్లో మున్నూరు కాపుల పాత్ర గొప్పది

- చల్ల హరి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్, ముకాస, తెలంగాణ

సూర్య కరీంనగర్




మున్నూరు కాపు ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధులు, పాండిచ్చేరి మొదటి గవర్నర్‌గా పనిచేసిన సయాజీ శీలం లక్ష్మణ్ 45వ వర్ధంతి సందర్భంగా మున్నూరుకాపు విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి నివాళులు అర్పిస్తూ శీలం లక్ష్మణ్ జీవిత చరిత్రను వివరించే కరపత్రాన్ని మున్నూరుకాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్ల హరి శంకర్ మాట్లాడుతూ "స్వతంత్ర పోరాటంలోనే కాకుండా ఆధునిక భారత దేశ రాజకీయాల్లో మున్నూరు కాపుల పాత్ర అనిర్వచనీయమైనది. ఎందరో మున్నూరు కాపు వైతాళికులు అందించిన స్ఫూర్తిని కొనసాగిస్తామని" తెలిపారు. ఈ కార్యక్రమంలో నలువాల రవీందర్,సత్తినేని శ్రీనివాస్, ముప్పిడి సునీల్, బండి ప్రశాంత్ కుమార్, బొల్లం లింగయ్య, డి సంతోష్ పటేల్,మున్నూరు కాపు విద్యావంతుల వేదిక సభ్యులు పాల్గొని శీలం లక్ష్మణ్‌కి నివాళులర్పించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం

సూర్య కరీంనగర్ టౌన్



స్థానిక వావిలాలపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఈ రోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో కలిసి పాఠశాల ప్రిన్సిపల్ తిరుమల్ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం రెండు మొక్కలను నాటాలని అంతేకాకుండా దాన్ని ఎదిగేలాగా చూసుకోవడం వారి బాధ్యతని చెప్పారు మొక్కలు నాటడం వలన మనము పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు భవిష్యత్ తరాల వారికి ఈ చెట్లు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం రాజు, కోఆర్డినేటర్లు ప్రవీణ్, మమత,



సరిత, డీన్ శ్రవణ్, ఇంచార్జ్ నవ్య, శ్రీజ, పాఠశాల ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్‌లో తెలంగాణ వంట రుచుల ప్రదర్శన

సూర్య కొత్తపల్లి/కరీంనగర్ రూరల్



రేకుర్తి కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్‌లో తెలంగాణ వంట రుచులను తెలియజేయడానికై విద్యార్థులు పలు రకాల వంటకాలు తీసుకొచ్చి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ యొక్క ప్రాముఖ్యతను కళ్లకు కట్టేట్లుగా వంటలు ఘుమఘుమలాడాయని ఇందుకు సహకరించినటువంటి తల్లిదండ్రులను, ఎంతో అద్భుతంగా ప్రదర్శన చేస్తూ వివరించినటువంటి విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## విద్యా హక్కు చట్టం అమలు ఎండమావేనా?

సూర్య కరీంనగర్



కరీంనగర్‌లో బీసీ యువజన సంఘం సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టం (RTE) అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. 25% ఉచిత సీట్ల నిబంధన పాటించక, అడ్మిషన్ ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రైవేట్ విద్యా వ్యవస్థ దోపిడీకి కేంద్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి శ్రీనివాస్, వాయిల రాజ్ కుమార్, చింటూ, కుసుంబ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల ఆరంభ వేడుక.. తొలి ఏకాదశి పండుగ

## - నేడు తొలి శయన ఏకాదశి పండుగ - నేడు వైష్ణవ ఆలయాల్లో భక్తుల పూజలు

**సూర్య,రాయికల్**



తొలి ఏకాదశి హిందువులకు మరీ ముఖ్యంగా తెలుగు ప్రజలకు అత్యంత పవిత్రమైన తొలి పండుగ.ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు వచ్చే ఈ పర్వదినం చాతుర్మాస దీక్షకు ఆరంభం కూడా. శ్రీమహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్లే ఈ రోజు నుంచే భక్తుల్లో ఆధ్యాత్మిక భావనలు ఉప్పొంగుతాయి.

**- ప్రకృతితో మమేకమైన పండుగా ఏకాదశి..**

తొలి ఏకాదశి పండుగ నాడు ఉపవాసం ఉండటం, పూజలు చేయడం సాధారణం.అయితే ఈసారి ప్రకృతికి దగ్గరగా ఈ పండుగను జరుపుకుందాం.ఏకాదశి రోజున మీ ఇంట్లో కానీ,ఇంటి బయట కానీ చిన్న మొక్కను నాటండి. అందులోనూ శ్రీమహవిష్ణువుకు ప్రీతికరమైన తులసి, ఉసిరి,వేప వంటి మొక్కలను ఎంచుకుంటే మంచిది.మొక్క నాటేటప్పుడు అది మీ మనసులోని అహంకారాన్ని,దురాశను తగ్గించి, పచ్చదనాన్ని,ప్రశాంతతను పెంచాలని సంకల్పం చెప్పుకోండి.ఇలా చేయడం వల్ల ఈ ఏకాదశి పండుగ కేవలం మన శరీరాన్ని శుభ్రపరచుకోవడం మాత్రమే కాదు.మన పరిసరాలను,మన భూమిని కూడా శుభ్రపరచుకోవడం అని తెలియజేస్తుంది.పచ్చదనం మన మనసు ఆహ్లాదంగా ఉంచడమే కాకుండా సానుకూల ఆలోచనలను నింపుతుంది.ప్రకృతిని రక్షించిన వారం,ఆరాధించే వారీగా నిలుస్తాము.

**- తెలుగు వారి తొలి పండుగ తొలి ఏకాదశి...**

మనకు ఒక ఏడాదిలో మొత్తం 24 ఏకాదశులు వస్తాయి.అందులో ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు.దీనినే పేలాల పండుగ అని కూడా అంటారు. ఈ నాటి నుంచి శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పం మీద శయనిస్తాడు.అందుకే దీనిని శయనైకాదశి అని కూడా అంటారు.

**- దక్షిణాయనం పుణ్యకాలం ప్రారంభం...**

తొలి ఏకాదశి నుంచి దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభం అవుతుంది. దేవతలకు రాత్రి సమయమని భావించే ఈ కాలంలో వచ్చే తొలి ఏకాదశి రోజు శయనించిన శ్రీ మహా విష్ణువు తిరిగి కార్తిక శుద్ధ ఏకాదశి నాడు యోగనిద్ర నుంచి మేల్కొంటాడని స్కాందపురాణం ద్వారా తెలుస్తోంది.దక్షిణాయన పుణ్యకాలం అంటే మకర సంక్రాంతి నుంచి నాలుగు నెలల పాటు కొనసాగిన ఉత్తరాయణం పూర్తి అయి ఇక్కడ నుండి దక్షిణాయనం ప్రారంభం అవుతుంది. ఇప్పటివరకు ఉత్తర దిక్కుగా ప్రయాణించిన సూర్యుడు,ఈ రోజు నుంచి దక్షిణ దిక్కు వైపుకు ప్రయాణం సాగిస్తాడు.ఉత్తరాయణం కంటే దక్షిణాయనంలో పండుగలు, పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. వాతావరణంలో మార్పులు అధికంగా సంభవిస్తాయి.కాబట్టి ఈ కాలంలో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి.అందువల్ల ఈ కాలంలో పెద్దలు వ్రతాలు,పూజలు ఆచరించాలని నిర్దేశించారు. ఉపవాసాలు,పూజల పేరిట పాటించే నియమాలలో గొప్ప ఆరోగ్య సూత్రాలు ఇమిడి ఉన్నాయి.

**- తొలి ఏకాదశి రోజున విష్ణుమూర్తిని ఇలా పూజించాలి...**

తొలి ఏకాదశి విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైనది. ఈ పర్వదినం రోజున ఉదయాన్నే తలారా స్నానం చేసి శ్రీ లక్ష్మీ నారాయణులను భక్తి శ్రద్ధలతో పూజించాలి. ఉండగలిగిన వారు రోజంతా ఉపవాసం ఉంటే మంచిది.పూజా మందిరాన్ని శుభ్రం చేసుకుని గంధం కుంకుమలతో శ్రీ లక్ష్మీనారాయణుల విగ్రహాలను అలంకరించాలి.తొలి పండుగ కాబట్టి ఇంటి గుమ్మానికి మామిడి తోరణాలు కట్టుకుంటే మంచిది. ఆవునేతితో దీపారాధన చేసి, పసుపు రంగు పువ్వులతో, తులసి దళాలతో, అక్షింతలతో శ్రీమన్నారాయణుని పూజించాలి. పులిహోర, చక్రపొంగలి, కొబ్బరికాయ, అరటిపండ్లు వంటి నైవేద్యాలు సమర్పించాలి.శ్రీమహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్లే సమయం తొలి ఏకాదశి.ఈ పవిత్రమైన రోజున మనం కూడా మనలోని కోరికలను,లౌకిక వ్యామోహాలను పక్కన పెట్టి,అంతర్గత యోగ నిద్రకు సిద్ధపడతే బాగుంటుంది. ఈ రోజున ఉపవాసంతో పాటు,కనీసం ఒక గంట పాటు ధ్యానం చేయడం లేదా ప్రశాంతంగా కూర్చుని మీ శ్వాసపై దృష్టి పెట్టడం మంచిది. అలాగే మీ మనసులోని ఆలోచనలను గమనించండి,వాటిని అదుపు చేయడానికి ప్రయత్నించండి.ఈ ప్రక్రియ శ్రీమహావిష్ణువు నిద్రను అనుకరించడమే కాకుండా, మనలోని అంతర్గత శక్తిని,ప్రశాంతతను మేల్కొలపడానికి ఒక అద్భుత అవకాశం.ఈ ఆత్మపరిశీలన మనల్ని మనం బాగా అర్థం చేసుకోవడానికి, మనలోని దైవత్వాన్ని గుర్తించడానికి సహాయపడుతుంది.

**- భక్తి భావంతో పాటు సామాజిక సేవా చేయాలి...**

చాతుర్మాస దీక్షకు ప్రారంభంగా ఈ తొలి ఏకాదశి పండుగను భావిస్తారు. ఈ ఏకాదశి దీక్షలో తపస్సు, ఆధ్యాత్మిక చింతనతో పాటు దాన ధర్మాలు కూడా ప్రముఖంగా ఉంటాయి. ఈ ఏకాదశిని కేవలం ఉపవాసంతో సరిపెట్టకుండా, పరోపకార కార్యక్రమాలతో మరింత అర్థవంతంగా మార్చుకుంటే చాలా బాగుంటుంది. మీ పరిధిలోని పేదలకు, వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదానం చేయడం లేదా వారికి అవసరమైన దుస్తులు, నిత్యావసర వస్తువులు అందించండి. గోవులకు ఆహారం పెట్టడం లేదా పక్షులకు గింజలు వేయడం వంటివి చిన్న పనులైనా మంచి ఫలితాలను అందుకోవడానికి దారి చూపిస్తాయి. ఈ దాన ధర్మాలు అనేవి మనలో దయ, కరుణ పెంపొందిస్తాయి.

**- భక్తితో పాటు జ్ఞాన ఏకాదశి...**

ఈ తొలి ఏకాదశిని జ్ఞాన సముపార్జనకు అనుకూలమైన రోజుగా మార్చుకుందాం. ఉపవాసం ఉండే సమయంలో లేదా విశ్రాంతి తీసుకునే సమయంలో ఆధ్యాత్మిక గ్రంథాలైన భగవద్గీత, విష్ణు సహస్రనామం,రామాయణం,మహాభారతం వంటి ఆధ్యాత్మిక గ్రంథాలను చదవడం ద్వారా జ్ఞాన సముపార్జన పెరుగుతుంది.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలి

**- పెండింగులో ఉన్న భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**


**- అత్యవసర వైద్య పరికారాలను అందుబాటులో ఉంచుకోవాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య ధర్మపురి**



ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్యకేంద్రంలోని వైద్య సేవలు, ప్రజలకు అందించే సదుపాయాలను, రోగులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. అధికారులు మెరుగైన వైద్యం అందించాలని, మెడిసిన్ స్టాక్ ఉంచుకోవాలని, ఎక్స్పైర్ అయిన మందులను వాడొద్దని తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను పరిశీలించి భవన నిర్మాణ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గదుల నిర్మాణం వేగవంతం చేయాలని, పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుభ్రతను కచ్చితంగా పాటించడంతో పాటు అత్యవసర వైద్య పరికరాలను సక్రమంగా అందుబాటులో ఉంచాలని, అవసరమైతే కొత్త పరికరాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ధర్మపురి ఇన్చార్జి తహసిల్దార్ సుమన్, సంబంధిత వైద్యాధికారులు పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాలల్లో నమోదు పెంచాలి

**- విద్యార్థుల హాజరు పర్యవేక్షించాలి**

**- కాలేజీలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చేలా ప్రోత్సహించాలని, వారి తల్లిదండ్రులతో మాట్లాడి అడ్మిషన్లు పెంచాలని అన్నారు. కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో జూనియర్ కాలేజీ విద్యార్థుల వసతి అంశాన్ని పరిశీలిస్తామని అన్నారు. ఒకేషనల్ కోర్సులు చదివే విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి అవసరమైన మెటీరియల్‌ను జిల్లా యంత్రాంగం నుండి సమకూరుస్తామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు తదుపరి ఉన్నత విద్యలో ఉచితంగా ప్రవేశాలు, అనేక అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి వెసులుబాట్లను తెలియజేసేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలు ఉన్నచోట్ల ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ అంశాన్ని అధికారులతో చర్చిస్తామని తెలిపారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ దరఖాస్తు మార్గదర్శకాలకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి వి.గంగాధర్, ఓపెన్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

## చిన్నారులను అభినందించిన కేంద్ర సహాయ హెూం మంత్రి, ఎమ్మెల్యే

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ కుమార్తె బత్తిని సహశ్రీ, వేముల సరివిక, కాసర్ల లాస్య, తపస్సి డ్యాన్స్ అకాడమి గత సంవత్సరం హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన కూచి పూడి నృత్య ప్రదర్శనలో ముగ్గురు పిల్లలు ఒకే నృత్యంతో అందరిని ఆశ్చర్య పరచడం జరిగింది. కూచిపూడికి ఉన్నటువంటి ప్రత్యేకతను, ప్రదర్శించి నందుకు ముగ్గురు పిల్లలు, గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించు కోవడం గర్వకారణమని, వీణవంక మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చారని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్, స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చిన్నారులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ రికార్డు వారు ఇచ్చిన పత్రాన్ని, మెడల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,పార్లమెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, నరసిం హ రాజు, మాడుగురి సమ్మిరెడ్డి, ఆదిరెడ్డి, భాస్కర్, వినోద్, ఎనగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాహుపేట వద్ద డ్రైనేజీ వ్యవస్థను పరిశించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్– సిరిసిల్ల రహదారిలో బాహుపేట వద్ద డ్రైనేజీ నీరు వెళ్లే దారి లేక రోడ్డుపై వరద నీరు నిలవడంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరి శీలించారు. మ్యాపును పరిశీలించి డ్రైనేజీ నీరు వెళ్లేందుకు పలు సూచనలు చేశారు. తాత్కాలికంగా నాలా ఏర్పాటు చేసి నిల్వ ఉన్న నీరు వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ డిఈని, ఎంపీడీవోను ఆదేశించారు. శాశ్వత పరిష్కారం కోసం రూ.90 లక్షలతో డ్రైనేజీ నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో పనులు చేపడతామని తెలి లపారు. కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ డిఈ కిరణ్, కొత్తపల్లి తహసిల్దార్ ఆర్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రెస్క్యూలో సింగరేణి మహిళా ఉద్యోగులు సత్తా చాటాలి

**-అత్యుత్తమ శిక్షణ కేంద్రంగా ఆర్జీ-2 మైన్స్ రెస్క్యూ స్టేషన్**

**-సింగరేణిలో తొలి మహిళా రెస్క్యూ టీం కి సర్టిఫికెట్ ప్రదానంలో సీఎండీ నేనావత్ బలరాం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో మహిళా రెస్క్యూ జట్టు తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవాలని, నైపుణ్యం, కృషి, అంకితభావంతో ఉత్తమ సేవలు అందించాలని సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ పిలుపునిచ్చారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారిగా రెస్క్యూ లో శిక్షణ పొందిన మహిళా జట్టును ఆయన హైదరాబాద్ సింగరేణి భవన్ లో శనివారం అభినందించి, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. సింగరేణిలో మొదటి మహిళా రెస్క్యూ జట్టును ఏర్పరచడం, ప్రత్యేక శిక్షణ ఇవ్వడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రమాదాల సమయాల్లో, సేవా కార్యక్రమాల్లో మహిళ రెస్క్యూ జట్టు తన శక్తి సామర్థ్యాలు నిరూపించుకోవాలన్నారు. త్వరలో జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో జరిగే రెస్క్యూ పోటీలలో కూడా పాల్గొని సింగరేణికి మంచి పేరు తేవాలని తన శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి రెస్క్యూ బృందాలు ఇటీవల శ్రీశైలం ప్రమాద




సమయంలోనూ, హైదరాబాద్ పాశమైలారం అగ్ని ప్రమాద దుర్ఘటనలో, తమిళనాడు లో జరిగిన ప్రమాదంలోనూ తమ విశిష్ట సేవలను అందించి అందరి ప్రశంసలు అందుకున్నారన్నారు. రాష్ట్ర, కేంద్ర విపత్తు ప్రతిస్పందన బృందాలకు సింగరేణి రెస్క్యూ స్టేషన్ లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. సింగరేణి రెస్క్యూను బలోపేతం చేయడానికి అత్యాధునిక సహాయ పరికరాలను సమకూర్చినట్లు తెలిపారు. అదే సమయంలో రామగుండం-2 ఏరియాలో ఉన్న మైన్స్ రెస్క్యూ స్టేషన్ను రెస్క్యూ లో ప్రపంచ స్థాయి శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దబోతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జీఎం (రెస్క్యూ) శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సీఎండీ ఎన్.బలరాం ఆదేశంతోనే సింగరేణిలో తొలిసారిగా మహిళా జట్టుకు 13 మంది మహిళా అధికారులను ఎంపిక చేసి 14 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, అన్ని రకాల శిక్షణలలో మగవారికి ఏ మాత్రం తీసిపోకుండా మహిళా అధికారులు తమ శక్తి సామర్థ్యాలను చాటారని చెప్పారు. త్వరలోనే మరో రెస్క్యూ పోటీలకు మహిళ జట్టును కూడా తయారు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, హెచ్ఓడి(మార్కెటింగ్)టి.శ్రీనివాస్ పాల్గొన్నారు. మహిళా రెస్క్యూ సిబ్బందికి శిక్షణ ఇచ్చిన రెస్క్యూ శిక్షకులు తిరుపతి, కిషన్ రావు, సందీప్, సాజిద్ అలీకు ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందజేశారు.

# మొదటి త్రైమాసికంలో నూరు శాతం బొగ్గు రవాణా సాధించిన సింగరేణి

**-జూలై లో రోజుకు 1.8 లక్షల టన్నుల ఉత్పత్తి, 2.15 లక్షల టన్నుల రవాణా సాధించాలి -ఈ నెలలో కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ కు భూమి పూజ**

**-వర్షాకాలపు జాగ్రత్తలతో ఓసీ గనుల నుండి నిరాటంకంగా బొగ్గు ఉత్పత్తి సాగించాలి -భూగర్భ గనుల్లో ఉత్పత్తిని గణనీయంగా పెంచాలి**

**-ఏరియా జీఎంలకు సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ఆదేశం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బొగ్గు రవాణాలో 100 శాతం, బొగ్గు ఉత్పత్తిలో 99 శాతం లక్ష్యాలను సాధించడం పై సీఎండీ నేనావత్ బలరాం నాయక్ తన హర్షం ప్రకటించారు. ఏప్రిల్ నుంచి జూన్ నెల వరకు బొగ్గు రవాణా లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 103 శాతం తో కంపెనీ 166 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది. అలాగే బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 99 శాతం తో కంపెనీ 159.9 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి సాధించింది. శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ నుంచి సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ సంస్థ డైరెక్టర్లతో, అన్ని ఏరియాల్లోని జీఎంలతో త్రైమాసిక ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో కూడా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి కుంటు పడకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జులై నెలకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కోసం రోజుకు 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి



లక్ష్యం సాధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఏరియా ప్రగతిపై సంబంధిత ఏరియా జీఎం తో సమీక్షించారు. ఉత్పత్తికి అవరోధంగా ఉన్న అంశాల పైన ఆయన అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. కాగా కొత్తగూడెంలో అన్ని అనుమతులు మంజూరైన వీకే ఓపెన్ కాస్ట్ గని భూమి పూజ కార్యక్రమాన్ని ఈ నెలాఖరులో నిర్వహించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇల్లందు జేకే కోల్ మైన్, గోలేటి కోల్ మైన్ కు సంబంధించిన పర్యావరణ, అటవీ శాఖ అనుమతులకు సంబంధించి ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన బొగ్గు నాణ్యత ప్రమాణాల పెంపుదలకు తీసుకుంటున్న చర్యలపై నిశితంగా చర్చించారు. వినియోగదారులకు ఇస్తామన్న గ్రేడ్ బొగ్గును సరఫరా చేయడానికి ప్రతి ఏరియాలో సిహెచ్ పిలలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే రక్షణకు సంబంధించిన ప్రతి గనిలో రక్షణ ఆడిట్లను నిర్వహించాలని, రక్షణ లోపాలు లేకుండా సవరించాలని ఆయన సేఫ్టీ విభాగం వారిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ లో ప్రారంభమైన బొగ్గు ఉత్పత్తి పై కూడా ఆయన సమీక్షించారు. అక్కడ ఉత్పత్తి అవుతున్న బొగ్గును సమీపంలోని చండిపడా రైల్వే సైడింగ్ కు రవాణా చేయడానికి తగు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి సూర్యనారాయణ(ఆపరేషన్స్ ), కొప్పుల వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ ), గౌతమ్ పోట్రు(పా), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, అడ్వైజర్ (ఫారెస్ట్రీ) మోహన్ పరిగెన్, జీఎం (సిపిపి) ఏ.మనోహర్, కార్పొరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ వినతి

**సూర్య, హుజురాబాద్**




పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ బకాయిలను విడుదల చేయాలని శనివారం హుజూరాబాద్ తహసిల్దార్ కే కనుక ఎస్ ఎఫ్ ఐ నాయకులు వినతి పత్రం ఈ సందర్భంగాఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పోలిశెట్టి అభిలాష్ మాట్లాడుతూ....రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు. విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను యాజమాన్యాలు బలవంతపు వసూళ్లు చేస్తున్నారని అయినా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని లేనియెడల ఎస్ ఎఫ్ ఐ ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సందీప్, బాలాజీ,సాయికిరణ్, సిద్దు, ప్రణయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి భావితరాలకు మనుగడ ఇద్దాం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి భావితరాలకు మనుగడ ఇద్దామని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు పెద్దపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో సబ్బితం గ్రామంలో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా శనివారం మొక్కలు నాటారు. ఈసందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రాణుల మనుగడకు ప్రకృతే ఆధారం, ఆ ప్రకృతిని కాపాడలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్లాస్టిక్ భూతాన్ని , కాలుష్య రక్కసిని తరమాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంగెడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, మేడగోని శివయ్య, బూత్ అధ్యక్షులు బర్ర సదానందం, సుద్దాల సతీష్, లక్ష్మి, ముంజ రాజేంద్రప్రసాద్, మామిడి ఉమేష్, రెండ్ల వేణు, నక్క శ్రీనివాస్, గంట నవీన్, రాజం శ్రీనాథ్, మహేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎల్.ఓ లు ఓటరు నమోదు విధులను సక్రమంగా నిర్వహించాలి

**-మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



బి.ఎల్.ఓ లు తమకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలని మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్ అన్నారు. శనివారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని రైతు వేదికలో తాహసిల్దార్ పి. సుమన్ ఆధ్వర్యంలో బి. ఎల్.ఓ లకు ఒక్క రోజు శిక్షణను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ సురేష్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా బీఎల్వోలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు నమోదు చేయాలని అలాగే ఎవరైనా ఊరు విడిచి వెళ్ళిపోతే వారి పేరును తొలగించాలని పేర్కొన్నారు. ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి పేర్లను సైతం తొలగించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారి ఇంటింటికి తిరుగుతూ సర్వే నిర్వహించి వారి వివరాలను సేకరించాలని ఎవరైనా నమోదు కాని వ్యక్తులు ఉంటే వారి పేర్లను ఓటర్ లిస్టులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.సుమన్,ఆర్.ఐ గడ్డం రవి శంకర్,కే.మహేష్, కార్యాలయ సిబ్బంది, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ రాజేందర్ కు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ 09 :**



భారతీయ జనతా పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ ని మర్యాద పూర్వకంగా రామగిరి మండల బిజెపి నాయకులు కలిశారు. హైదరాబాద్ లో తమ నివాసంలో రామగిరి మండల బిజెపి నాయకులు ములుమూరి శ్రీనివాస్, ముదిరాజ్ యువ నాయకులు తీగల శ్రీధర్, యాదగిరి శ్రీనివాస్ లు కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంథని రాజకీయ పరిస్థితుల గురించి ఆయనతో చర్చించారు. మంథని నియోజకవర్గంలో బీజేపీ పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలని ఆయన మార్గ నిర్దేశం చేయడం జరిగింది. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు దిశగా పని చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం వంటి అంశాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన సూచించారు.

## ఆర్.జి.యు.కే.టీ కి ఎంపికైన జూలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ లోని బాసర, మహబూబ్ నగర్ లోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీస్ (ఆర్.జీ.యూ.కే.టీ) లలో ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ (ఇంటర్ మరియు ఇంజనీరింగ్)కోర్సుల్లో ప్రవేశానికి పదో తరగతి మార్కుల ఆధారంగా జరిగిన ప్రవేశ ప్రక్రియలో జూలపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు వైద్య శ్రీ వరుణ్, పెనగొండ హార్దిక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత , ఉపాధ్యాయులు నాగరాజు, గంగారాం, శ్రీనివాస్, శిరోమణి,శ్రీదేవి, శ్రీలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, వివో ప్రేమలత అభినందనలు తెలియజేశారు.తల్లిదండ్రులు వారి ఆనందాన్ని పంచుకున్నారు. జూలపల్లి పాఠశాల ప్రతీ సంవత్సరం దిన దినాభివృద్ధి చెందుతూ జిల్లా స్థాయిలో అద్భుత విజయాలు సాధిస్తుందని మెచ్చుకొంటూ గ్రామ కార్యదర్శి అంబటి శంకర్, మాజీ సర్పంచ్ బొల్లంపల్లి శంకర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, మాజీ ఎంపిటీసీలు శెవ్వ శంకరయ్య, వినోద, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణా రెడ్డి లు విద్యార్థులను ఆశీర్వదించి అభినందించారు. ఎంపికైన పిల్లలు ఆరు సంవత్సరాలలో పైసా ఖర్చు లేకుండా ఇంటర్ మరియు ఇంజనీరింగ్ పూర్తి చేయనున్నారు.

# ముగిసిన వారాహీదేవి నవరాత్రి ఉత్సవాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సకల చరాచర సృష్టిని పాలించే సృష్టి స్థితి లయ కారిని శ్రీ చక్రవాసిని, శ్రీ లలిత మాత సైన్యాధిపతి వారాహీ దేవి నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ముగిశాయని పొలాస 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య తెలిపారు. జగిత్యాల రూరల్ మండలంలోని గత నెల26న పొలాసలో కొలువై ఉన్న లలితమాత ఆలయంలో ప్రారంభమైన వారాహీదేవి నవరాత్రి ఉత్సవాలు రోజుకో విధమైన అలంకారాలలో వారాహీదేవి దర్శనమియగా భక్తులు, సుహాసినిలు మూల మంత్రం జపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం కుంకుమ పూజలు, లలితా మాత సహస్రనామా పారాయణం గావించారు. 9 రోజుల పాటు ఆలయంలో సాయంత్రం వేళలో వారాహీదేవిని అందంగా అలంకరించి అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచారు. వారాహిదేవి మాల ధారణ చేసిన భక్తులు 9 రోజులుఉదయం, సాయంత్రం పూజ కార్యక్రమాలు చేస్తూ ఏక భుక్తం పాటించి శనివారం విరమణ చేశారు. నవరాత్రుల్లో లలితామత ఆలయం భక్తులతో కిటకిటలాడిందని, అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగిందని చెల్లం స్వరూప తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో పాంపట్టి రవీందర్, మార కైలాసం, మార రాజేశం, చెల్లం సత్తయ్య, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఉటూరి కళ్యాణి, అర్చన, గోపతి స్వప్న, బొడ్డు వనిత, పొన్నం లావణ్య, మహేందర్, లలితామాత సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**సూర్య - కథలాపూర్**



ఈ నెల 7న మండలం లోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31 జెండా ఆవిష్కరణ కార్యక్రమంను నిర్వహించాలని శనివారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేట్ పల్లి లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం కోసం ఆయన భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమ ప్రయాణం కొనసాగుతుందని అన్నారు. 30.ఏళ్లుగా అలుపెరుగని పోరాటాలు,ధర్నాలు, రాస్తారోకోలు,దీక్షల వల్ల ఎస్సి వర్గీకరణ సాధించామని చెప్పారు.ఆయన వల్లె చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్ లు, బడుగు బలహీనవర్గాలకు వర్గాలకు మేలు జరిగిందని అన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం ముందు ఎన్నో ఉద్యమాలు నీరు కారి పోయాయని, బడుగు బలహీనవర్గాల సహకారంతోఒక ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మారంపల్లి వినోద్, మండల మాదిగ సంఘం అధ్యక్షుడు కలిగోట రాజం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాశావత్తుల లక్ష్మీ రాజం, నల్ల గంగా రెడ్డి, శంకర్, అంకయ్య, సాయాబు తదితరులు ఉన్నారు.

## కమిషనర్ సమ్మయ్యకు రిటైర్డ్ ఉద్యోగులు సన్మానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్యను శనివారం హుజురాబాద్ పట్టణం లోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో రిటైర్డ్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిషనర్ సమ్మయ్య హుజురాబాద్కు వచ్చినప్పటి నుండి పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగైందని, కమిషనర్ చొరవతో ఉద్యోగులు కలిసి 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి రాష్ట్రంలో మెరుగైన స్థానంలో హుజురాబాద్ మున్సిపాలిటిని నిలపెట్టారని అన్నారు. హుజురాబాద్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సమ్మయ్య లాంటి ఉద్యోగి ఉండడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ పాషా, కోశాధికారి దుర్గా జి, ప్రచార కార్యదర్శి గంజి జయవర్ధన్, జిల్లా కౌన్సిలర్లు పి. లక్ష్మీనారాయణ, చింత ఆగయ్య, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఈలసాగరం వీరాస్వామి, కబడ్డి సమ్మిరెడ్డి, వేల్పుల రత్నం, మాజీ ఎంఈఓ ఆర్. రాజయ్య, గంగిశెట్టి జగదీశ్వర్, కె. వెంకటరెడ్డి, ఏఈ బోర్గాల మొగిలి, జున్నోతుల రామ్ రెడ్డి, ఎన్.తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా

**- ట్రాక్టర్ పట్టివేత, ఇద్దరిపై కేసు**

**సూర్య తిమ్మాపూర్**



మానకొండూర్ మండలం లింగాపూర్ నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ను అల్గునూర్ గ్రామ శివారులో ఎల్ఎండి కాలనీ పోలీసులు పట్టుకున్నారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను స్వాధీనం చేసుకొని, డ్రైవర్ వరికొప్పుల ఆంజనేయులు (30), ఓనర్ దయ్యాల శేఖర్ (38) పై కేసు నమోదు చేశారు. ఇలాంటి అక్రమ రవాణా చేసినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## మానవత్వం చాటుకున్న కండక్టర్

**- ప్రయాణికుడు పోగొట్టుకున్న డబ్బులు తిరిగి అప్పగింత**

**- కండక్టర్ను అభినందించిన డీఎం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రయాణికుడు ఆర్టీసీ బస్సులో మరిచి పోయిన నగదును కండక్టర్ ప్రయాణికునికి తిరిగి అప్పగించి మానవత్వం చాటుకున్నారు. జగిత్యాల నుండి కడెం నడిచే ఆర్టీసి బస్ శనివారం మధ్యాహ్నం సమయంలో కడెం నుండి జగిత్యాల వస్తున్న బస్లో బుట్టాపూర్ సమీపంలో దుర్గం సామీ, లక్ష్మి అనే ప్రయాణికులు జగిత్యాల ఆసుపత్రికి వెళ్ళుటకు బస్ ఎక్కారు. జగిత్యాల బస్టాండ్ రాగానే ఆ ప్రయాణికులు వెంట తెచ్చుకున్న వారి బ్యాగ్ను మరిచి బస్ దిగి వెళ్లిపోయారు. గ్రహించిన ఆ ప్రయాణికులు బస్టాండ్కి వచ్చి సిబ్బందినీ గైడ్ కార్తీక్ జనార్దన్ను సంప్రదించగా వారు జగిత్యాల డీఎం కల్పన నెంబర్ ఇవ్వడంతో వెంటనే బస్ కండక్టర్, డ్రైవర్కి కాల్ చేసి బ్యాగ్ చూడుమని చెప్పడంతో కండక్టర్ అశోక్ చూసి ఆ బ్యాగ్ను తన దగ్గర పెట్టుకున్నాడు. బస్సు జగిత్యాల రాగానే బ్యాగ్ లో ఉన్న సామాను, నగదు 30 వేల రూపాయలను ఆ ప్రయాణికులకు అప్పగించారు. డీఎం కల్పన కండక్టర్ అశోక్ను, సిబ్బందిని అభినందించారు.

## శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ఆషాడమాస గోరింటాకు వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వచ్చే ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకోవడం అది ఒక శాస్త్ర రీత్యా ఔషధంగా పనిచేస్తుందని వివరించారు. వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులు ప్రబలకుండా కాళ్లు,చేతులకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల రక్షణ కలుగుతుందని వివరించారు.వర్షాలు కురవడం వల్ల భూమిలో ఉన్న వేడి పోతుందని,అలాగే శరీరంలో ఉన్న వేడి పోవాలంటే గోరింటాకు ఆషాడమాసంలో పెట్టుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతుందని అందుకే మహిళలు,బాలికలు ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకుంటారని వివరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, హెడ్మాస్టర్ రాజేష్,అకడమిక్ డైరెక్టర్ యజ్ఞ శ్రీ, అనిత, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**- దొంతి గోపీ**

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ 30వ డివిజన్ కాపు వాడ, మారుతినగర్కు చెందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి చెక్కులను డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతి గోపీ, నగర బీసీ సెల్ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా దొంతి గోపీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ఆరోగ్య, వ్యవసాయం, రేషన్ వంటి రంగాల్లో పారదర్శక పాలన అందిస్తోందని పేర్కొన్నారు. రైతు భరోసా, మహాలక్ష్మి, కొత్త రేషన్ కార్డుల పంపిణీతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్పై దుష్ప్రచారం చేస్తున్నప్పటికీ ప్రజలు వాటిని తిప్పికొడతారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను విజయపథంలో నడిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రం లోని ధరూర్ క్యాంప్ ఈవీఎం గోడౌన్ కేంద్రంను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ శనివారం తనిఖీ చేశారు.ఈవిఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ చేయనున్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువుల సహాయం

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ ఎస్ఐ కుమారస్వామి నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేసి గొప్ప మనసు చాటుకున్నారు. మగ్గిడి గ్రామానికి చెందిన భార్య, భర్తలు బోర్లకుంట శంకరయ్య ఆతని భార్య లక్ష్మికి గతంలో కమ్మునూర్ గ్రామంలో జరిగిన వాహన ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడగా గ్రామానికి చెందిన కొందరి ద్వారా వారి కుటుంబ దిన పరిస్థితిని తెలుసుకున్న ఎస్సై వారి కుటుంబానికి పోలీస్ తరపున సాధ్యమైనంత సహాయం అందించడానికి ముందుకు వచ్చి వారికి ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను సహాయంగా అందజేసినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి సహాయపడటానికి ప్రతి ఒక్కరూ ముందుండాలని తెలిపారు. కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేసిన ఎస్.ఐ కుమారస్వామిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ పోలీస్ బృందం కానిస్టేబుల్ సత్యానారాయణ పాల్గొన్నారు.

## క్షత్రియ సమాజ్ ప్రమాణ స్వీకారం వేడుక

**సూర్య కోరుట్ల టౌన్**



స్థానిక పట్టణంలోని సోమవంశ సహస్రర్జన క్షత్రియ సమాజ్ (పట్కారి) సంఘ కార్యాలయంలో నూతన సభ్యుల ప్రమాణం స్వీకారం ఘనంగా నిర్వహించారు. కాగా సోమ వంశ సహస్రర్జన క్షత్రియ సమాజ్ సంఘం అధ్యక్షుడిగా ధోండి సందులాల్,ప్రధాన కార్యదర్శిగా శికారి గోపికృష్ణ, కోశాధికారిగా జమన్ జ్యోతి రాజేంద్రప్రసాద్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన సభ్యులకు సంఘ సభ్యులు శాలువతో ఆత్మీయ సన్మానం చేసి అభినందనలు తెలిపారు.అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి మీ అందరి సహాయ సహకారాలతో నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు శికారి విశ్వనాథం,శికారి విజయ్,గంటెడి శ్రీనివాస్,జమన్ జ్యోతి శ్రీనివాస్,బచ్చావల సంజీవ్, బదాం పురుషోత్తం,చావ్ల లక్ష్మీనారాయణ, బచ్చవాల కిషన్,గంగా మోహన్,బచ్చవాల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటికి మండలం నుండి ముగ్గురు విద్యార్థినులు

**సూర్య - కథలాపూర్**

బాసర ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో వివిధ పాఠశాలల నుండి ముగ్గురు విద్యార్థినులు ఎంపికైనట్లు శనివారం మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూషణ్ రావు పేట (చింత కుంట గ్రామం) నుండి మొగిలి హేమశ్రీ, మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నుండి కొడి పల్లి సాయి ప్రసన్నలకు 556/600, తక్కల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి దమ్మ సింధు 541/600 గత పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మండల విద్యాధికారి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత, భూషణ్ రావు పేట, తక్కల్లపల్లి ప్రధానోపాధ్యా యులు నల్ల రాజయ్య, మోటూరి రవీందర్,ఉపాధ్యాయులు శ్రీహరి, రాజ శేఖర్, గంగాధర్, హరినాథ్, గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు.







# సింగరేణి కంపెనీలో ఒక్కరోజు సమ్మె చేస్తే రూ. 76 కోట్ల నష్టం

## -కార్మికులు వేతనాలు రూ.13.07 కోట్లు నష్టపోతారు

## -ఒక్కరోజు ఉత్పత్తి నష్టం 1.92 లక్షల టన్నులు

## -9వ తేదీన తలపెట్టిన ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జూలై 9వ తేదీన ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి. కానీ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు. సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావు. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు. అటువంటప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా? ఆలోచించండి.! వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నాము. ఈ జూలై, ఆగస్టు నెలల్లో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ మైన్ లలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందన్న విషయం మీకు తెలిసిందే. ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతి రోజు సాధించే ఉత్పత్తి కూడా ఎంతో తోడ్పాటునందిస్తుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాధిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మనం ఒక్క రోజు సమ్మె చేస్తే.....

కంపెనీకి కలిగే ఉత్పత్తి నష్టం విలువ – సుమారు రూ.76 కోట్లు. కార్మికులు కోల్పోయే వేతనాలు సుమారు రూ.13.07 కోట్లు.ఒక్క రోజు ఉత్పత్తి నష్టం 1.92 లక్షల టన్నులు. గత ఆర్థిక సంవత్సరం 2024-25 లో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగింది. లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్లు ఉద్యోగులకు చెల్లించడం జరుగుతున్నది. వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు (జులై 1వ తేదీ) మనం 16.26 మిలియన్ టన్నుల బొగ్గు లక్ష్యానికి గాను 16.10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించాం. మిగిలిన 1.64 లక్షల టన్నుల లక్ష్య సాధనకై ప్రతిరోజు శ్రమించాల్సి ఉంది. ఈ ఆర్థిక సంవత్సర(2025-26) ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులకు గాను జూలై 1వ తేదీ వరకు 22.4 శాతం మాత్రమే ఉత్పత్తి సాధించాం. కావున జూలై 9వ తేదీన తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి, విధులు నిర్వహించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని యాజమాన్యం కోరింది.

## హైదరాబాద్ విరసం సభ కరపత్రం ఆవిష్కరణ

**సూర్య - పెద్దపల్లి రూరల్**



హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేడు 6న నిర్వహించనున్న విరసం సభ కరపత్రాలను పెద్దపల్లి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద శనివారం ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్లవ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య మాట్లాడుతూ విరసం ఆధ్వర్యంలో నేడు ఆదివారంఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5-30గంటల వరకు సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సభలోఉదయం10 గంటలకు పతాకావిష్కరణతో ప్రారంభమై రెండు సెషన్ లుగా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందాలు, విప్లవోద్యమ పంథా, మార్క్సిస్ట్ దృక్పథం,తెలంగాణలో కాల్పుల విరమణ ఆవశ్యకత అనే అంశాలపై వక్తలుగా జస్టిస్ చంద్రకుమార్, ప్రొ. రమా మేల్కోటే, ప్రొ. మాడభూషి శ్రీధర్, ప్రొ. హరగోపాల్,ప్రొ. కోదండరామ్,అరుణోదయ విమల,కా. సాధినేని వెంకటేశ్వరరావు,కా. పోటు రంగారావు ప్రసంగిస్తారని తెలిపారు. ప్రజాస్వామిక వాదులు, రచయితలు, విద్యార్థి, కార్మిక, మేధా వులు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ నాయకులు బొంకూరి లక్ష్మణ్, నక్క సత్యనారాయణ, రెడ్డిరాజుల సంపత్, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా నాయకులు గుమ్మడి కొమురయ్య, పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం, కారెంగుల సరేందర్, బండి శంకర్, ఆవునూరి జగన్, పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల సర్కారు బడోళ్లు

## 14మంది విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటికి ఎంపిక

**సూర్య, ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లోని సర్కారు బడి లో చదివిన 11 మంది విద్యార్థిని, విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటి కి ఎంపిక అయ్యారని మండల విద్యాధికారి సిహెచ్. శ్రీనివాస్ గౌడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాజీవ్ గాంధీ నాలెడ్జ్ ఇన్స్టిట్యూట్ బాసర వారి చే 6 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బిటెక్ కోర్సు నకు అర్హత సాధించిన విద్యార్థుల వివారాలు ఇలా ఉన్నాయి. రహీంఖాన్ పేట మోడల్ స్కూల్ నుండి సిహెచ్ శ్వేత రెడ్డి, ఏ. అనూష, వి. వర్షిణి, బి. అన్విక, సాయి శృతిక, వో. జాహ్నవి, ఎండి. ఖాజా మొద్దీన్, ఆర్. సాత్విక, ఏ. సాయి చరణ్, జి. హాసిని, ఇల్లంతకుంట స్కూల్ నుండి తిప్పారపు శరణ్య, దాచారం స్కూల్ నుండి జి. భావన, ఎం. శరణ్య లు ఎంపికయ్యారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గంగాధర్, ఇల్లంతకుంట, దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు ప్రేమలత,రాజీ, ఉపాధ్యాయులు వి. మహేష్ చంద్ర, టి. నరేందర్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాస్, ఏస్. మధుసూధన్ రావు,దావిద్, ఆనంద్,పుష్పలత పాల్గొనగా, మండల విద్యాధికారి అభినందించారు.

## ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ ఫీజులను వెంటనే విడుదల చేయాలి

- ధ్రువపత్రాలకు ఇబ్బందులు గురిచేస్తున్న కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..
- ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఆందోళన
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్

**సూర్య, గంభీరావుపేట**




పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఫీజులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ, ఏళ్ల తరబడి నిధులు విడుదల చేయక రూ. 8వేల కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని దీంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నట్లు ఆందోళన చేపట్టారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాలల్లో విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు ధృవపత్రాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఉపకార వేతనాలు పెండింగ్ లో ఉండడం వల్ల అనేకమంది విద్యార్థులు కళాశాల విద్యకు దూరమయ్యే దుస్థితి నెలకొందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిపోతున్న విద్యారంగంలో మార్పు రావడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని పదే పదే మీడియాతో చెప్పడం వరకే పరిమితమైంది కానీ బకాయిలు విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యార్థుల ధ్రువపత్రాలకు ఇబ్బందులు గురిచేస్తున్న కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియాల్సి మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ సాయిచరణ్ , రాజు భరత్ తేజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ ఆకస్మిక మృతి బాధాకరం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ ఆకస్మిక మరణం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు. ప్రసాద్ మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటని, చిన్న వయస్సులో మరణించడం బాధాకరమన్నారు. వారు మీడియా రంగంలో పనిచేస్తూ జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి ప్రజా సమస్యలను మీడియా తో పరిష్కరిస్తూ తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ సమయంలో వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని, వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ కోర్సు కోసం అడ్మిషన్లు ప్రారంభం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి అధ్యయన కేంద్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను అండర్ గ్రాడ్యుయేట్ లో బిఏ బీకాం మరియు బిఎస్సి కోర్సుల్లో ప్రవేశ నిమిత్తము ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని లెర్నర్ సపోర్ట్ సెంటర్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె లక్ష్మీ నరసయ్య కోరారు.ఈ విద్యా సంవత్సరం నుండి నాక్- ఏ గ్రేడ్ పొందిన సార్వత్రిక విశ్వవిద్యాలయం ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని పెద్దపల్లి పరిసర ప్రాంతంలో ఉన్న అందరూ విద్యార్థులు, నిరుద్యోగులు, గృహిణులు, ప్రైవేట్ జాబ్ చేస్తున్న వ్యక్తులు మరియు గవర్నమెంట్ ఉద్యోగస్తులైనటువంటి వారు ప్రమోషన్ల గురించి గానీ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ విశ్వవిద్యాలయం లో సెమిస్టర్ విధానాన్ని కూడా అవలంబించామని , దీనివలన రెగ్యులర్ విద్యకు ఏ మాత్రం తీసిపోదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీ ఎంఏ సుకూర్, తదితరులు పాల్గొన్నారు. వివరాలకు విశ్వవిద్యాలయ పోర్టల్ www.braouonline.in 3 www.braou online.ac.in 2 ట్యూషన్ ఫీజు చెల్లించుటకు చివరి తేదీ 13.08.2025.

## అరెస్టు అధికారి కళ్యాణ్ సేవలు గణనీయం

**-జీఎంలు నరేంద్ర,కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో సీనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్. బోడెంపూడి కళ్యాణ్ మణుగూరు ఏరియాకు బదిలీపై వెళుతున్న సందర్భంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం లు మాట్లాడుతూ ఏరియాలో సీనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ గా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న బి. కళ్యాణ్ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో వారు అందించిన సేవలు మరువలేనివని, విధి నిర్వహణలో నీతితో, అంకితభావంతో పని చేసి అందరి మన్ననలు పొందారని, మున్ముందు అదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, చంద్రశేఖర్, సుదర్శనం, జనార్ధ నరెడ్డి, కనవేని ఐలయ్య, రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, నాగేశ్వర రావు, ఉదయ భాస్కర్, చంద్రశేఖర్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజా వేదిక గ్రామసభలు

**సూర్య, ఎలిగేడు**

మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్య లయం లో ఈ నెల 10 న ఉదయం 10.00 గంటలకు ఉపాధి హామీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎ పి వో సదానందం తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామాల వారీగా గ్రామసభ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మొదటి విడుతగా శుక్రవారం బురహాన్ మియా పేట్, సుల్తాన్ పూర్, నర్సాపూర్,ర్యాకల్ దేవ్ పల్లి,ఈ నెల 6న లాలపల్లి, ధూళి కట్ట,8 న ముప్పిరి తోట, నారాయణ పల్లి,రాములపల్లి, లోకపేట్, 9న ఎలిగేడు, శివపల్లి గ్రామ ఈ గ్రామ సభ లు ఆయా గ్రామ పంచాయతీ లో నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులకు సిబిఎస్ఇ సిలబస్పై శిక్షణా కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి పాఠశాలలో, సిబిఎస్ఇ సిలబస్ను అమలు చేసే దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఉపాధ్యాయులకు ఎన్సీఓవి క్లబ్లో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరాన్ని పాఠశాల కరస్పాండెంట్ & డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి పి. అరవింద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రెండు రోజులు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో సీబీఎస్ఈ ప్రాముఖ్యత, సిలబస్ పాటర్న్, విద్యా ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, కరిక్యులర్ అండ్ ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్, మోడర్న్ టీచింగ్ మెథడాలజీ, బ్లూమ్ టాక్సానమీ, స్టూడెంట్ సెంట్రిక్ పద్ధతులు వంటి విషయాలపై అధికారులైన డాక్టర్ జయశ్రీ నాయక్, అనుపమదేవి అరుమళ్ళ ఉపాధ్యాయులకు తదితర అంశాలపై లోతైన అవగాహన కల్పించారు. సింగరేణి పాఠశాలలో విద్యార్థుల సమగ్ర ఎదుగుదల, నాణ్యమైన విద్యను అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని, సీబీఎస్ఈ సిలబస్ అమలుతో విద్యార్థుల భవిష్యత్తుకు మేలు జరుగుతుందని కరస్పాండెంట్ &డిజిఎం (పర్సనల్) &అధికార ప్రతినిధి పి. అరవింద్ అన్నారు. ఉపాధ్యాయులు ఈ శిక్షణ ద్వారా తమ బోధన నైపుణ్యాలను మరింత మెరుగు పర్చుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఎన్.సుందర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అష్టదశ మహా పురాణాలు మానవ శరీరంలోని అంగాలతో సమానం

**- సమాజ సంస్కారానికే పురాణాలు - బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ**

**సూర్య కోరుట్ల రూరల్**

వేదవ్యాస మహర్షి జాతికి అందించిన అష్టాదశ పురాణాలన్నీ సమాజ సంస్కారం కోసమేనని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన అష్టాదశ మహా పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా 3వ కార్యక్రమం 'శ్రీ నారద మహా పురాణం' శుక్రవారం కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో ప్రారంభమైంది. సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, నిర్వహణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్




మొదట గురువందన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సమితి సాంస్కృతిక కార్యదర్శి పిస్సంశెట్టి భానుమూర్తి స్వాగతోపన్యాసం చేశారు. ప్రవచనంలో భాగంగా వ్యాసుల వారు రచించిన అష్టాదశ మహా పురాణాలు మానవ శరీరంలోని అంగాలతో సమానమని మహేశ్వర శర్మ వివరించారు. నారదుల వారి కోసం చెప్పబడింది నారద పురాణమని, నవవిధ భక్తులు, భక్తుల యొక్క గుణగణాలు ఈ నారద పురాణంలో చెప్పడం జరిగిందన్నారు. భారత దేశం గొప్పతనాన్ని, సనాతన ధర్మ ప్రభావాన్ని, గృహస్థాశ్రమ సంప్రదాయాల్ని నారద పురాణంలో వ్యాస భగవానులు చక్కగా వివరించారని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వొటారి చిన్న రాజన్న, శక్కరి వెంకటేశ్వర్, భోగ శ్రీధర్, రుద్ర సుధాకర్, వొడ్నాల రామారావు, వనపర్తి చంద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి పరులకు అండగా మోడీ

**- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్**




కార్పొరేట్ శక్తులకు వన్నె తెస్తున్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతోందని, ప్రధాని మోడీ అవినీతి పరులకు ఆశ్రయం ఇస్తున్నారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి విమర్శించారు. కేంద్రం మావోయిస్టులను హతమార్చినప్పటికీ వారి సిద్ధాంతాన్ని నాశనం చేయలేదన్నారు. ధరణి పోర్టల్ వల్ల భూ సమస్యలు పెరిగాయని, భూ భారతి ద్వారా రైతుల కష్టాలు తీరాలని సూచించారు. కాళేశ్వరం పనుల్లో అవినీతి జరిగిందని విమర్శించిన ఆయన, రైతులకు సాగునీరు అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.కౌన్సిల్ సమావేశంలో మండలాల్లో పార్టీ బలోపేతానికి సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వాలని, లేకపోతే ఉద్యమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో శ్రీనివాస్, కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య,పైడిపల్లి రాజు, బ్రామండ్ల పెల్లి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ


**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ సంస్కృతి సంప్ర దాయాలకు ప్రతీకగా బోనాల పండుగ జరుపుకు ంటారని ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్, శివవీధి ఆల్ఫోర్స్ పాఠశాలలో ఆషాఢ మాసం సందర్భంగా ఆల్ఫోర్స్ బోనాల జాతర కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ నవదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ అత్యంత ప్రీతికరమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైన సాంప్రదాయం ఎటువంటి లోటు పాటు లేకుండా కొనసాగించడం చాలా శుభ పరిణామం అని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా దేశ విదేశాల్లో సైతం ఉత్సాహంగా నిర్వహిస్తూ అమ్మవా రికి బోనాలను సమర్పించి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ తమ ప్రేమ ఆప్యాయతలను చూపిస్తున్నారు అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ఓ తల్లి మైసమ్మ పోచమ్మ తెచ్చామమ్మ బోనం అమ్మ బోనమే మా దైవం నృత్యాలు అందర్నీ ఆకర్షింప చేశాయి. సుమారు 50 మంది విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు. ప్రత్యేకంగా పోతురాజుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బుర పరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## తైక్వాండో చాంపియన్స్ ను అభినందించిన కేంద్ర మంత్రి బండి

**సూర్య చొప్పదండి**



ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్ లో ఇటీవల జరిగిన జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్ లో చొప్పదండి పట్టణానికి చెందిన పడకంటి కాశివిశ్వనాథ్, బుసారపు వెంకటేష్ గౌడ్,స్పందన, సౌమ్య, రాంచరణ్, విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించి 7 గోల్డ్ ,1సిల్వర్ ,1రజత పథకాలు సాధించారు. ఈ విద్యార్థులను కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, మన పార్లమెంట్ పరిధిలోని చొప్పదండి పట్టణ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధి లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికి ఉచితంగా సైకిల్ లను 8,9 తేదీల్లో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, కోచ్ శ్రీగాధ సంతోష్, నేషనల్ రేపరి రమ్య, పిల్లల తల్లిదండ్రులు పడకంటి రాజు,శ్రీగాధ లక్ష్మన్, బుసారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**-మున్సిపల్ మాజీ చైర్మన్ హనుమాండ్లు**

**సూర్య,రాయికల్6**



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మున్సిపల్ మాజీ చైర్మన్, లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ మోర హనుమాండ్లు అన్నారు.రాయికల్ పట్టణంలో లయన్ డిస్టిక్ 320జి ఏర్పాటు అయి పది సంవత్సరాలు గడిచిన నేపథ్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సింహారాజు కోదండ రాములు పిలుపు మేరకు దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయికల్ శాఖ అధ్యక్షుడు లయన్ కొత్తపెల్లి రంజిత్ కుమార్ న్యాయవాది ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు.ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా జూట్ బ్యాగులు పంపిణీ చేశారు.రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు సన్మానం చేసి,యాచకులకు అల్పాహార పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొడుగం అంజిరెడ్డి, ట్రెజరర్ బెక్కం తిరుపతి,ఉపాధ్యక్షులు వాసం స్వామి, డిసీలు బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, కాటిపల్లి రాంరెడ్డి,లయన్స్ క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, ఆదిరెడ్డి,వాసం ప్రసాద్,నిమ్మల వెంకట్ రెడ్డి,కటకం కళ్యాణ్,సుదవేణి మురళి,బొమ్మ కంటి నవీన్, సాంబారు శ్రీను, మోర రామ్మూర్తి,శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ మోసరపు సంతోష్ పాల్గొన్నారు.

## ఎల్.జీ రాం హెల్త్ కేర్ , వెల్ఫేర్ సొసైటీ మెగా వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల**



ఎల్.జీ రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జూలై 8వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆయిలేని సాగర్ రావు తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం పోస్టర్ ను కార్యదర్శి సాగర్ రావు, ఉపాధ్యక్షుడు గట్టు సతీష్ లు ఆవిష్కరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ సూచన మెరకు ఎల్.జీ రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ద్వార జూలై 8వ తేదీ న ఉదయం 9గంటల నుండి 1 గంట వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక శుభమస్తు ఫంక్షన్ టౌన్ హాల్ లో అపోలో రిచ్ హాస్పిటల్ వారిచే నిపుణులైన వైద్యుల ద్వార ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేశ్వర్, వోల్లెం మల్లేశం, ఓల్లాల గంగాధర్, వెన్నమనేని కృష్ణారావు, కోరు కంటి రాము, దయాల మల్లారెడ్డి, వనమాల నిరంజన్, శేఖర్, గాజుల శ్రీనివాస్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## విస్డం కిడ్స్ వరల్డ్ ప్లే స్కూల్లో "రెడ్ కలర్ డే" వేడుకలు

**సూర్య,రాయికల్**



పిల్లల్లో రెడ్ కలర్ యొక్క ప్రాముఖ్యతను గురించి తెలిపేందుకు స్థానిక విస్డం కిడ్స్ వరల్డ్ ప్లే స్కూల్ లో శనివారం "రెడ్ కలర్ డే"వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూఎరుపు రంగు అనేది శక్తి, అభిరుచి, చర్యను సూచిస్తుందని,ప్రీ స్కూల్ పిల్లలకు మరింత అన్వేషించాలి అనే ఆసక్తిని రేకెత్తించి,ఇది రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.రెడ్ డే అంటే రంగును గుర్తించడం,పేరు పెట్టడమే కాదు ప్రకృతి,సంస్కృతి తో పాటు భాషల్లో దాని స్థానాన్ని అర్థం చేసుకోవడం కూడా అని,అందుకే పిల్లల్లో రెడ్ కలర్ యొక్క ప్రాముఖ్యతను గురించి తెలిపేందుకు విస్డం కిడ్స్ వరల్డ్ ప్లే స్కూల్ లో రెడ్ కలర్ డే కార్యక్రమం ను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎద్దండి నివేదిత రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో వనమహోత్సవం వేడుకలు

**సూర్య కొత్తపల్లి/కరీంనగర్ రూరల్**



ప్రకృతిని పరిరక్షించడంలో భాగంగా, నారాయణ ఈ-టెక్నో ఒలంపియాడ్ పాఠశాల, కరీంనగర్ బ్రాంచ్‌లో వనమహోత్సవం కార్యక్రమాన్ని ఆహ్లాదకరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.పర్యావరణాన్ని కాపాడుకోవడం, గాలి నాణ్యతను మెరుగుపర్చడం, భూభాగాన్ని సురక్షితంగా ఉంచడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉపాధ్యాయులు మాట్లాడారు. విద్యార్థులు పెద్ద ఉత్సాహంతో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రకృతిని రక్షించడంలో ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలి. ఒక చిన్న మొక్క కూడా భవిష్యత్తులో పెద్దదై ఎన్నో ప్రయోజనాలు ఇస్తుంది. అందుకే ప్రతీ విద్యార్థి ఒక్కొక్క మొక్కను నాటి దాన్ని కాపాడాలి," అని పేర్కొన్నారు.పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు కూడా పాల్గొని తమ పిల్లలతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకట రమణారెడ్డి, ఏజీఎం అన్నం చైతన్య రావు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు,

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

**- సమ్మె విజయవంతానికి కాంట్రాక్టు కార్మికులు సహకరించాలి**
**- సింగరేణి యూనియన్స్ జేఏసీ నాయకులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 ఏరియా లోని ఓసీపీ-2 లోని సీ-5 కంపెనీలో సింగరేణి యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జూలై-9 వ తేదీన జరగబోయే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయడంలో భాగంగా కాంట్రాక్టు కార్మికులతో మీటింగ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జేఏసీ కన్వీనర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు, టీబీజీకేఎస్ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య, సిఐటియు కుమార్‌లు హాజరు కావడం జరిగింది.



అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు రద్దు కోసం చేస్తున్న పోరాటంలో కాంట్రాక్టు కార్మికులు కూడా కలిసి రావాలని సమ్మె డిమాండ్ లలో కాంట్రాక్టు కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26000 ఉంటూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉందనే విషయాన్ని గమనించి, పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మిక యూనియన్ జేఏసీ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని కార్మికులకు అన్యాయం చేసే లేబర్ కోడ్ లని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఇలా మరెన్నో కార్మికుల హక్కులు కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జులై 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిఎం కమిటీ మెంబర్ సత్రం సమ్మయ్య, ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, బుద్దే సదానందం, కోలా అనిల్, అడ్డూరి రాజయ్య, జేఏసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## బాల్య స్నేహితుల ఔదార్యం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అనారోగ్యంతో హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన బుర్ర కవిత అనారోగ్యంతో మృతి చెందగా ఆమె బాల్య స్నేహితులు ఆమె పిల్లలకు ఆర్థిక సహాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. 1998-99 లో విశ్వ ప్రగతి స్కూల్ మిత్రులు, కాకతీయ కాలేజ్, శాతవాహన డిగ్రీ కాలేజీలో ఆమెతో చదివిన మిత్రులందరు కలిసి 2 లక్షల రూపాయలు జమచేసి వారి పిల్లల పేరుపై బ్యాంకులో జమచేసి బాండును కూతురు సుప్రీతి కి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు క్యాస కళ్యాణ్, టి. శ్రీనివాస్, రాజు, బుర్ర అశోక్, దోమల శ్రీశైలం, పంజాల సత్యం, సబ్బని గోవర్ధన్, కొలిపాక సంజయ్, రాజు, వనిత, స్వప్న, నర్మద, వెంకటేష్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ చెక్కులు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

**సూర్య మల్యాల**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 35 మంది లబ్ధిదారులకు మండల కేంద్రం రైతు వేదికల్లో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దొంగ ఆనందరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, శనిగరపు తిరుపతి, గుర్రం వెంకన్న గౌడ్, నక్క అనిల్, బివి రమణ, కరుణాకర్, మల్లయ్య, గంగయ్య, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రెడ్డిని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల మాజీ బిజెపి మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాతృమూర్తి సింగిరెడ్డి రాధమ్మ స్వర్గస్తులైన విషయాన్ని తెలుసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం భోగంపాడు లోని అతని ఇంటికెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో



బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో గోరింటాకు వేడుకలు

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో శనివారం గోరింటాకు వేడుకలను విద్యార్థుల సమక్షంలో ప్రిన్సిపల్ అనిత ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. మన సాంప్రధాయాన్ని గుర్తు చేసే పండగలను నిర్వహించుకోవడం చాల ఆనందంగా ఉందని, మన సంప్రదాయాలను భావి తరాలకు తెలియజేయడం మన భాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సుజాత, ప్రమీల,స్వప్న,నాగరాణి, సంతోషిణి, సుప్రియ, రుచిత, సుకన్య,విద్యార్థులు ఉన్నారు.

## మొక్కల పెంపకం ప్రకృతికి సోపానం

**సూర్య,రాయికల్5**



పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు అని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అల్లిపూర్ అధ్యక్షులు రాజలింగం అన్నారు. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోపరేటివ్ ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరున ఒక చెట్టు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి ఉపేందర్ రావు, పాలకవర్గ సభ్యులు బక్కయ్య, సిబ్బంది సురేష్, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

## హరితహారంలో పండ్ల మొక్కలను నాటండి

**సూర్య, హుజురాబాద్**

హరితహారంలో క్రోటాన్ చెట్లకు బదులుగా పండ్ల చెట్లను నాటడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని, వాటినే నాటాలని మస్జిద్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్ మెంట్ కమిటి అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. శనివారం అయన మాట్లాడుతూ గతంలో హరితహారంలో భాగంగా క్రోటాన్ ఇతర పూల మొక్కలు నాటేవారని అన్నారు. పండ్ల చెట్లు నాటడం వల్ల కోతులకు, ఇతర జంతువులకు ఆహారం లభించి ఇండ్ల పైకి రావని అన్నారు. గ్రామ శివారులోని గుట్టలు పూర్తిగా ధ్వంసం కావడం వల్ల గ్రామ శివారులో ఉండే కోతులన్ని గ్రామంలోకి వచ్చి ఇండ్లపై మనుషులపై దాడి చేస్తున్నాయని అన్నారు. పండ్ల చెట్లు నాటడం వల్ల కొంత ఉపశమనం ఉంటుందని ఆయన అన్నారు.

## బీజేపీ నేత ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు

**- రక్తదానం, రాజన్నకు కోడె మొక్కు చెల్లించిన బీజేపీ శ్రేణులు**

**సూర్య, వేములవాడ**

భారతీయ జనతా పార్టీ రాజ న్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్య క్షుడు ప్రతాప రామకృష్ణ 65వ జన్మదిన వేడుకలను శనివారం ఆ పార్టీ నాయ కులు ఘనంగా నిర్వహించారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో విద్యార్థిని మృతి...

**సూర్య,ఎల్లారెడ్డిపేట**



బ్రెయిన్ స్ట్రోక్ తో విద్యార్థిని మృతి చెందిన సంఘటన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన విశ్వనాథుల పూర్ణచందర్ కవిత దంపతుల కుమార్తె సాత్విక ఇంటర్ విద్యనభ్యసిస్తోంది. గత రెండు రోజుల క్రితం సాత్విక అనారోగ్యానికి గురికాగా ఎల్లారెడ్డిపేట ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స అందిస్తున్న తరుణంలో మెదడులో రక్తం గడ్డకట్టి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటనతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అభినధించిన "ఎమ్మెల్యే" కవ్వంపల్లి

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల ఆదర్శ గ్రామైఖ్య సంఘం ఆత్మ నిర్భర్ సంఘాతాన్ జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపిక కావడం పట్ల మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అభిందించారు. శనివారం మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయం ఆవరణలో మండల సమైఖ్య సంఘ అధ్యక్షురాలు,ఏపిఎం వాణి శ్రీ, సిసిలు ఏస్.రామచంద్రారెడ్డి, రాజేశ్వరి లకు అభినందనలు తెలిపారు. మహిళలు నిరంతరం ఆదాయం చేకూరేందుకు గ్యాస్ ఏజెన్సీ మంజూరుకి, పెట్రోల్ పంపులను రాష్ట ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆదర్శ మహిళా సమాఖ్య సేవలు భేష్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మహిళా సంఘం సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా బండి దేవేందర్ యాదవ్ ఎన్నిక

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా బండి దేవేందర్ యాదవ్ ఎన్నికలలో విజయం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. యాదవ సంఘం అభివృద్ధికి,యాదవుల ఐక్యతకు కృషి చేయాలని తెలిపారు.

## గోరింటాకుతో రోగాలు దూరం

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఆషాడమాసం సందర్భంగా శనివారం పాఠశాలలోని విద్యార్థినిలకు గోరింటాకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ మన భారతదేశ సంప్రదాయమైన ఈ ఆషాడమాసంలో గోరింటాకు చేతులకు, కాళ్లకు పెట్టుకోవడం వల్ల జూన్, జూలై మాసంలో వచ్చే వాతావరణ మార్పులకు మానవ శరీరంలో వచ్చే మార్పులకు సమతుల్యంగా ఉంచడానికి, క్రిమికీటకాల నుండి రక్షణ పొందడానికి ఈ గోరింటాకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా బస్ షెల్టర్...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలోని నర్మాల మానేరు క్యాంపు ప్రయాణ ప్రాంగణం నిరుపయోగంగా మారింది. బస్ షెల్టర్ ముందు చెట్ల కొమ్మల కుప్ప వేసి తీసివేయడం మాత్రం అధికారులు మర్చిపోయారు. దీంతో బస్ షెల్టర్ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో ప్రయాణికులు ఎండా వానకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో పాములు విష పురుగులు తిరిగే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు చెట్ల కొమ్మలు పిచ్చి మొక్కలు తొలగించి బస్సు షెల్టర్ వినియోగంలోకి తేవాలని ప్రయాణికులు స్థానికులు కోరుతున్నారు.